302674

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. No: 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 53, సంచిక 338

విజయవాడ బుధవారం 15-3-1967 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు: 12 పైసలు

ప్రముఖ మాసపత్రిక

భారతి

చదవండి!

బడ్జెట్ సమావేశం అనంతరమే రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ

ప్రస్తుతానికి ఆర్థికశాఖకూడా తానే స్వీకరిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటన

"సంజీవరెడ్డిని మినహాయించాలన్న నిర్ణయం ప్రధానిదే": బ్రహ్మానందరెడ్డి వ్యాఖ్య

కేరళ, మద్రాసు రాష్ట్రాలకు యథాతథంగా బియ్యం సప్లయి జరుగుతుందని హామీ

(''ఆంధ్రపత్రిక'' ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 14-

"మంత్రివర్గ విస్తరణ ప్రశ్న బడ్జెట్ సమావేశానంతరమే వస్తుంది ఈ లోపుగా రాదు" అని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి ఈనాడు యిక్కడ వెల్లడించారు.

''మంత్రి వర్గంలో ఖాళీలు అంటూ, లేవు. దని పరిమితి ఇంత ఉండాలి అని ఎవరూ నిషేధం పెట్టలేదు. ఇప్పుడు ఉన్న ఇతర మంత్రి వర్గాలతో పోల్చితే, మనదే చిన్న మంత్రి వర్గం. దని విస్తరణ ప్రశ్న బడ్జెట్ సమావేశానంతరమే వస్తుంది'' అని ఆయన అన్నారు.

ఢిల్లీ నుంచి తిరిగి రాగానే ''ఆనంద నిలయం''లో పత్రికా విలేఖరులతో ఆయన మాట్లాడుతూ, మంత్రి వర్గంలో ఉన్న ఖాళీలను ఎప్పుడు భర్తీ చేస్తున్నారని ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా పై విధంగా అన్నారు.

మంత్రి వర్గ విస్తరణ అనేది దనికి ఒక పంచవర్ష ప్రణాళిక అంటూ ఏమీ లేదని కూడా శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

ఆర్థిక మంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి కేంద్ర మంత్రి వర్గంలోకి వెళ్లినందున, ఆ శాఖను ప్రస్తుతానికి తామే నిర్వహిస్తామని కూడా ఆయన వెల్లడించారు.

మంత్రులను ఎన్నుకోవడానికి మీరు పెట్టుకున్న ముఖ్య మాత్రాలు ఏవేవి అనీ, ఈ విషయంలో అందరి సహకారం తీసుకుంటామని మీరు చెప్పారు కనుక ఏ విధంగా ఈ పని చేయ దలచారు అని అడుగగా, శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇలా అన్నారు: ''మేధా వంతులకు కొరత ఏమీ లేదు. నమ్మి బాధ్యత వప్పగించవలసి ఉంటుంది. పరీక్ష అంటూ ఏమీ లేదు గదా? కొందరు సభ్యులుగా రాణించిన వారు మంత్రులుగా రాణలోకి రావడం లేదు. అయితే ముఖ్యమంత్రి ఎడ విశ్వాసం కలిగి, ఆయన ఎడ అనురక్తిలో వడచే సహచరులు ఉండి, కలిసి మెలిసి వ్యవహరించే మంత్రి మండలి అయితే ప్రజలకు హెచ్చు మేలు జరుగుతుంది. సఖ్యంవెడ ఎట్టి విచక్షణ చేయనని చెప్పావంటే, పరిపాలనలో అందరిని న్యాయ దృష్టిలో, సమ భావంలో చూస్తామని అర్థం. నాయకుడుగా ఎన్నికైన వ్యక్తికి ఏకీభావంలో, కలిసి మెలసి వర్తించే సహచరులు ఉన్నప్పుడు ప్రజలకు అభ్యుదయ కార్యక్రమాలలో సత్వర ఫలితాలు అందజేయవచ్చు. అయితే, ఒక వ్యక్తి ముఖ్యమంత్రి ఎడ విశ్వాసం, అనురక్తి కలిగి ఉన్నాడా, లేద అన్న దానికి గీటురాయి ఏమంటే, ఆ వ్యక్తి ఎడ ముఖ్యమంత్రికి విశ్వాసం కలగడమే.''

ముఖ్యమంత్రి విశ్వాసానికి పాత్రుడు అని నిర్ణయించడం ఎలాగ? అని అడగ్గా, ముఖ్యమంత్రి ఇలా చెప్పారు:

''పదిసార్లు రోజూ మంత్రి వద్దకు వచ్చి మాట్లాడిపోతూ ఉండినంత మాత్రాన అతడు ముఖ్యమంత్రికి సన్నిహితుడు కాజాలడు. ఆర్థిక, ప్రజాహిత సమస్యల పరిష్కారానికి, ముఖ్యమంత్రి చెప్పేది తెలుసుకొని తాను కూడా స్వతంత్రంగా ఆలోచించి ఏదైనా అభిప్రాయముంటే నిర్భయంగా సర్దుబాటు చేసుకోవటం అవసరం. అప్పుడే ప్రజలకు ఏమన్నా మేలు చేయ గలుగుతాం.''

శ్రీ సంజీవరెడ్డిగారు కేంద్ర మంత్రి వర్గంలో ఎందుకు మినహాయించ బడినారు అని మీరు భావిస్తున్నారు అని అడగ్గా, ''అది ప్రధాన మంత్రి తీసుకున్న నిర్ణయం''

(మిగతా 6వ కాలంలో)

బీహార్‌కు అదనపు ఆహార సహాయం

ప్రధాని హామీ: ముఖ్యమంత్రి సిన్హా వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 14-

బీహార్ ప్రజలు ఆకలిబాధకు గురికాకుండా రక్షించేందుకు, కేంద్రం అదనపు సహాయం అందజేయగలదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి తమకు హామీ యిచ్చారని, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ మహామాయా ప్రసాద్ సిన్హా నేడిక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ సిన్హా, రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కార్పూరీ ఠాకూర్, రెవిన్యూమంత్రి శ్రీ ఇందర్‌దీప్‌సింగ్‌తో కలిసి నిన్న శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకొని, బీహార్‌లో తాజా పరిస్థితిని వివరించారు. కేంద్ర ఆహారమంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్, ఆహారశాఖ కార్యదర్శి శ్రీ ఎ. ఎల్. డయాస్ కూడా చర్చలకు హాజరైనారు.

శ్రీ సిన్హా నేటి ఉదయం కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్‌ని కూడా కలుసుకొని, బీహార్‌లో కొత్త ఖరీఫ్ పంటలు కాలంలో రైతులకు, భూమిలేని కూలీలకు దానాలనివ్వడానికి కేంద్రం ఆర్థికంగా సహాయపడే విషయాన్ని గురించికూడా చర్చలు జరిపారు.

కనీసం వచ్చే మూడు నాలుగు నెలల వరకు, ప్రతినెలా 3 నుంచి 3.5 లక్షల టన్నుల ఆహారపదార్థాలు రాష్ట్రానికి అవసరమని బీహార్ నాయకులు అంచనా వేశారు.

ప్రధానితో చర్చల ఫలితంగా అదనంగా ఎంత సహాయం లభించగలదని తాము ఆశిస్తున్నారో శ్రీ సిన్హా చెప్పకపోయినప్పటికి, బీహార్‌లో తలసరిని రోజుకు 8 ఔన్సుల ఆహారం లభించడానికి వీలుగా 2.75 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు కేంద్రం సరఫరా చేయాలని సూచనలు కనిపిస్తున్నాయి.

రైతులకు ఋణాలు యివ్వడానికి, 7 కోట్ల రూపాయలమేరకు సహాయం కావాలని బీహార్ నాయకులు కోరారు.

కేంద్ర ఆర్థికమంత్రి తమ కోరికపట్ల 'సానుభూతిపూర్వకమైన' దోరణినే ప్రదర్శించారని, బీహార్‌కు చేయదగు ఆర్థిక సహాయంపై కేంద్రం ఎట్టి పరిమితినీ విధించలేదని శ్రీ సిన్హా తెలిపారు.

మెజారిటీ సంపాదించలేకనే రాష్ట్రపతి పాలనకు యత్నం

రాజస్థాన్‌లో కాంగ్రెసుపార్టీ వైఖరిపట్ల రాష్ట్ర జనసంఘం అధ్యక్షుని విమర్శ

జైపూర్, మార్చి 14:

రాజస్థానులో కాంగ్రెసుపార్టీ మెజారిటీ సంపాదించుకోవడంలో విఫలమైనందువల్ల వాస్తవ పరిస్థితికి సంబంధించిన సమాచారాన్ని కేంద్రప్రభుత్వానికి తెలియపరచి రాష్ట్రపతిపాలనకోసం ప్రయత్నించినదని రాష్ట్ర జనసంఘం అధ్యక్షుడు శ్రీ శతీశ్చంద్ర అగర్వాల్ చెప్పారు.

రాష్ట్రపతిని కలుసుకుని, రాజస్థాన్‌లోని వాస్తవపరిస్థితిని, రాష్ట్రపతిపాలన నెలకొనడం దని చేసిన ప్రకటనపట్ల ప్రజాభిప్రాయాన్ని ఆయనకు విదీకరించే నిమిత్తం 'సంయుక్త దళ'కు చెందిన శాసనసభ్యులందరూ ఢిల్లీ బయలుదేరినట్లు రాష్ట్ర జనసంఘం అధ్యక్షుడు శ్రీ శతీశ్చంద్ర అగర్వాల్ వెల్లడి చేశారు.

శ్రీ అగర్వాల్ పత్రికల వారితో మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితిలో రాజస్థాన్‌లో రాష్ట్రపతిపాలన ప్రవేశపెట్టబూనడం ప్రజాభిప్రాయానికి మెజారిటీ పార్టీకి తీరని అన్యాయం చేయడమే కాగలదని అన్నారు.

రాష్ట్రంలోని వాస్తవ పరిస్థితి గురించి రాష్ట్రపతికి, కేంద్ర ప్రభుత్వానికి తెలిపిన విషయాలు నిజం కాదని తాము అభిప్రాయపడుతున్నామని, రాష్ట్ర గవర్నర్, కాంగ్రెసు పార్టీని ఆహ్వానించడానికి నిర్ణయించినప్పుడు, ఇప్పుడుకూడా ''సంయుక్త దళానికే'' మెజారిటీ కలదని చెప్పారు.

ఇక శాంతి భద్రతల పరిస్థితికి సంబంధించినంతవరకు మార్చి ఏడవ తేదీన పోలీసు కాల్పులు జరిగిన సంఘటన అనంతరం రాష్ట్రంలో అవాంఛనీయమైన సంఘటన యేదీ ఇంతవరకు జరుగలేదని శాంతి భద్రతల పరిస్థితి కూడా సక్రమంగానే కలదని ఆయన పేర్కొన్నారు.

ప్రతిపక్షాలు శాసనసభలో తమ బలాన్ని నిర్ణయించుకోవచ్చునని ప్రధానమంత్రికూడా చెప్పారని, ఇందునిమిత్తం శాసనసభను మార్చి 41 కు బదులు 20 న ఏర్పాటుచేయడానికి నిర్ణయించబడిందని అన్నారు.

చేయవలసిందిగా ఆహ్వానించడం గవర్నర్ కర్తవ్యమని, ఆ తర్వాత కొత్త మంత్రివర్గం దాని ఉద్దేశ్యాలకు, శాసనాలకు ఆమోదాన్ని పొందవలసి ఉంటుందని శ్రీ సంతానం అన్నారు.

ప్రతిపక్షాలవారు ఆవేశంతో వున్నప్పటికీ, అల్లర్లకు దారితీసే ప్రదర్శనలు తలపెట్టరాదని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్షాలు ఆందోళన చేసినంత మాత్రాన దాన్ని అవకాశంగా తీసుకుని ప్రజల హక్కుని ప్రభుత్వం నిరాకరించడం అనుచితమని, గవర్నర్ పరిపాలనను ప్రవేశపెట్టడం గాని, లేదా గవర్నర్ అనుమతిగాని ఉల్లంఘించినట్లు కాగలదని శ్రీ సంతానం విమర్శించారు. అందుచేత రాజస్థాన్‌లో రాష్ట్రపతి పాలన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవలసిందిగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

శ్రీ సంతానం ప్రకటన

మద్రాసు, మార్చి 14: రాజస్థాన్ సమస్యపై శ్రీ కె. సంతానం నిన్న ఇక్కడొక పత్రికా ప్రకటనచేస్తూ, ప్రధాని ఇందిరాగాంధి కొత్త ప్రభుత్వం ప్రథమ చర్యగా రాజస్థాన్‌లో రాష్ట్రపతిపాలన ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించడం విచారకరమైన విషయమని అన్నారు.

అధికారపార్టీ వోటర్ల విశ్వాసాన్ని కోల్పోయిందని ఎన్నికలు రుజువుచేసినప్పుడు, తర్వాతి పెద్దపార్టీని లేదా వివిధపార్టీల ఐక్యసంఘటనను మంత్రివర్గాన్ని ఏర్పాటు

—:o:—

డాక్టర్ త్రిగుణ సేన్ మంత్రిపదవి స్వీకారానికి మరికొంత గడువు

వారణాసి, మార్చి 14- కేంద్ర విద్యా మంత్రిగా నియమితులయిన బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు, డాక్టర్ త్రిగుణ సేన్, రేపు ఇక్కడినుంచి ఢిల్లీకి బయలుదేరుతున్నారు.

భవిష్యత్ కార్యక్రమం గురించి అడగ్గా, డాక్టర్ సేన్ ''కొత్త పదవి స్వీకరించడానికి నాకు కొంతకాలం పడుతుంది. కొత్త విద్యా సంవత్సరం మొదలౌతుండగా, బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం పాలనా వ్యవస్థను చక్కదిద్దాలని అనుకుంటున్నాను', అన్నారు. మార్చి 17 కు డాక్టర్ సేన్ ఢిల్లీనుంచి తిరిగివస్తారు.

—:o:—

హైదరాబాద్, మార్చి 14: ఆంధ్ర ప్రదేశ్ సహకార శాఖామంత్రి శ్రీ కె. విజయ భాస్కరరెడ్డి మార్చి 17న తాండూరు వెళ్లి అక్కడ బియ్యం మిల్లు ప్రారంభోత్సవంలో పాల్గొని అదే రోజు మధ్యాహ్నం రాజధానికి తిరిగివస్తారు.

16వ తేదీన కేంద్రంలో చెన్నా రెడ్డి ప్రమాణస్వీకారం

న్యూఢిల్లీ, మార్చి 14: కేంద్ర మంత్రులుగా నియమితులయిన డాక్టర్ త్రిగుణ సేన్, డాక్టర్ కరణ్‌సింగ్, డాక్టర్ ఎం. చెన్నా రెడ్డిలు 16వ తేదీ ఉదయం ప్రమాణ స్వీకారం చేస్తారని తెలుస్తున్నది.

(2వ కాలం తరువాయి)

ముఖ్యమంత్రి బదులు చెప్పారు.

మరి మీ మంత్రి వర్గంలోకి సంజీవరెడ్డి గారిని ఆహ్వానిస్తారా? అని అడగ్గా ''ఒకరి మనస్సు నొప్పించడం నా స్వభావంలో లేదు'' అని ఆయన సమాధానమిచ్చారు.

ఒకసారి ముఖ్యమంత్రి పదవిని నిర్వహించినప్పటికీ శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారు శ్రీ సంజీవరెడ్డిగారి మంత్రి వర్గంలో ఆర్థిక మంత్రిగా పని చేసిన సందర్భం ఉన్నది కద అని ప్రశ్నించగా, ''నాతో ఎవరూ నాయకత్వానికి పోటీ చేయలేదు. కొన్నాళ్లు ఆయన అధికారంలో తాత్కాలికంగా లేక పోయినా సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిత్వానికి మించి పైకి పోయారు''అని ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ సంజీవరెడ్డిని తాము తొమ్మిదవ తేదీన, ఈ నెల ఉదయం కూడా ఒక 45 నిమిషాల సేపు కలసి మాట్లాడామనీ, ఆయన ఏప్రిల్ తర్వాత ఇక్కడికి వస్తారని ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ నీలం సంజీవరెడ్డి, శ్రీ వి. సి. కేశవరావు రాజీనామాల వల్ల రాజ్య సభకు ఏర్పడిన రెండు ఖాళీలలో కాంగ్రెస్ సభ్యుల డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, శ్రీమతి యశోద రెడ్డిగార్లను

(మిగతా 2 వ పేజీలో)

ఉత్తర ప్రదేశ్‌లో గుప్తా మంత్రివర్గం ప్రమాణ స్వీకారం

లక్నో, మార్చి 14:

ఉత్తరప్రదేశ్‌లో శ్రీ సి బి గుప్తా నాయకత్వాన 13 మంది సభ్యులుగల మంత్రివర్గం నేడిక్కడ ప్రమాణస్వీకారం చేసింది.

ఈ మంత్రివర్గంలో 11 మంది కేబినెట్ హోదాగలవారు, ఇద్దరు ఉపమంత్రులు వున్నారు.

శ్రీమతి సుచేత కృపలానీ నాయకత్వాన గల పాత మంత్రివర్గంలో కేబినెట్ మంత్రుల సంఖ్య 15.

కొత్త మంత్రివర్గంలో ఐదుగురు కొత్త సభ్యులు వున్నారు. పాత మంత్రివర్గంలోని శ్రీ హుకుంసింగ్, శ్రీ చరణ్ సింగ్, శ్రీ గిరిధర్ లాల్, శ్రీ జె. పి. రావత్‌లు తిరిగి ఉపసంహరింపబడ్డారు.

పాతమంత్రివర్గంలోని శ్రీ ముజఫర్ హసన్, శ్రీ రామమూర్తి, శ్రీ బనార్సీదాస్, శ్రీ గండేసింగ్, డాక్టర్ సీతారామ్‌లు కొత్త మంత్రివర్గంలో చేర్చుకొనబడ్డారు.

ఇద్దరు ఉపమంత్రులు డాక్టర్ రఘునారాయన్‌పాండే, శ్రీ ఎస్. పి. గుప్తాలు పాత మంత్రివర్గంలో కూడా వున్నారు.

మంత్రివర్గంలోకి కొత్తగా చేర్చుకొనబడిన వారు శ్రీ ఫూలుసింగ్, శ్రీ గోవిందసహాయ్, శ్రీ హెచ్. ఎన్. బహుగుణ, శ్రీ లక్ష్మీరమణాచార్య.

హిమాచలప్రదేశ్ మంత్రివర్గం ప్రమాణస్వీకారం

సిమ్లా, మార్చి 14—డాక్టర్ వై. ఎస్. పర్మార్ నాయకత్వాన ముగ్గురు సభ్యులు కల హిమాచల ప్రదేశ్ మంత్రివర్గం నేడు ప్రమాణ స్వీకారం చేసింది. మిగిలిన ఇద్దరు మంత్రులు శ్రీ లాల్ చంద్ ప్రరాతి, సి హెచ్. హరిరామ్.

లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ వి. విశ్వనాథన్ వీరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

డాక్టర్ పర్మార్ సాధారణ పరిపాలన, హోం శాఖ, ప్లానింగు, విద్య, పి. డబ్ల్యు. డి. వ్యవసాయం, పశుపోషణ, ఆర్థిక, అటవీ, పరిశ్రమల శాఖలు నిర్వహిస్తారు.

శ్రీ ప్రరాతి సాంఘిక సంక్షేమం, యాత్రలు, సహకారం, రెవిన్యూ, ఎక్సయిజు, పన్నులు, వైద్యం, ప్రజారోగ్యం శాఖలు నిర్వహిస్తారు.

శ్రీ హరిరామ్ న్యాయశాఖ, స్థానిక పరిపాలన సివిల్ సప్లయిలు, పంచాయితీరాజ్య ఎన్నికలు, రవాణా శాఖలు నిర్వహిస్తారు.

రాష్ట్రాభివృద్ధితోపాటు పొరుగు రాష్ట్రాలతో మైత్రి

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి

(''ఆంధ్రపత్రిక'' ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 14—

ఆంధ్రప్రదేశ్ క్రమాభివృద్ధికి అందరం శ్రద్ధాసక్తులతో కృషి చేయటం సముచితం. ఆవశ్యకం. అయినప్పటికీ భారతీయ సమైక్యతను పెంపొందించడానికి ఆంధ్ర ప్రజలంతా శాయశక్తులా కృషి చేయటం ముఖ్యమని కూడా గుర్తుంచుకోవాలి, అని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి హెచ్చరిక చేశారు.

ఇరుగుపొరుగు రాష్ట్రాలతో సంబంధాలు అభివృద్ధి చేసుకోటం, ఆంధ్రులు [illegible] వారు. 'ఆంధ్ర [illegible] ఏప్రిల్ సంచిక [illegible]'' అనే శీర్షికన ఒక వ్యాసం వ్రాస్తూ ముఖ్యమంత్రి ఆంధ్ర ప్రజానీకానికి పై విధంగా హితవు చెప్పారు.

ఇటీవలి సార్వత్రిక ఎన్నికలను ప్రస్తావించిన మీదట రాష్ట్రమునకు మరొకసారి సేవ చేసే భాగ్యం కల్పించినందుకు ప్రజలకు కృతజ్ఞత ప్రకటించారు. ఇకముందు నిర్వర్తించవలసిన బాధ్యతలను గురించి పేర్కొంటూ ''దక్షిణాదిభాగ్యానాదంగా ప్రసిద్ధి కెక్కిన ఆంధ్రప్రదేశ్ పొరుగు రాష్ట్రాలకు సహాయపడటం కోసమే కాక, పారిశ్రామికంగా అభివృద్ధి చెందుటకు కూడ అధికోత్పత్తి సాధించాలి. జాతీయులర యంత్రాంగం పెంచుకో నికి మాత్రమే కాకుండా, పారిశ్రామికీకరణకు కూడ ఆధారం కాగలదు కాబట్టి వ్యవసాయోత్పత్తిని పెంచటం అతి ముఖ్యం. ... ఉత్పత్తిని అధికం చేయటం వల్ల ... జరుగుతుంది'', అని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరించారు.

పొదుపు చాల అవసరం అని నొక్కి చెప్పుతూ ''పొదుపు అలవాటును ప్రతివ్యక్తిలో అలవర్చుకోవాలని'' పేర్కొన్నారు.

రాష్ట్రంలో ... అభివృద్ధి పంటకాని ... ప్రజలంతా పొదుపు చేయటం నేర్చుకోవాలి. లేకపోతే సమయాలు వృథా అవుతుంది ... లక్ష్యం ... కోవాలి. రాష్ట్రంలో ప్రతియొక్కరూ నెలకు 6 పైసలు నిల్వ చేస్తే ఏటా నిన్నర కోట్ల రూపాయలను పైగా ఆదా చేయవచ్చు.

శ్రీ జానకీనాథ్ వజీర్

కాశ్మీర్ తాత్కాలిక గవర్నర్

జమ్మూ, మార్చి 14— జమ్మూ - కాశ్మీర్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ జానకీనాధ్‌వజీర్ రేపు తాత్కాలిక రాష్ట్ర గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేస్తారని అధికారయుతంగా తెలియవచ్చింది. రాష్ట్ర గవర్నరు డాక్టర్ కరణ్‌సింగ్ కేంద్ర మంత్రి వర్గంలో నియమితులయ్యారు.

ఆంధ్రప్రదేశ్‌కు ఈ ఏడు అదనంగా లక్ష టన్నుల ఎరువుల సప్లయి

కేంద్రప్రభుత్వం హామీ: ఢిల్లీనుంచి తిరిగివచ్చిన శ్రీ తిమ్మారెడ్డి వెల్లడి

(''ఆంధ్రపత్రిక'' ప్రతినిధి) హైదరాబాదు, మార్చి 14:

ప్రస్తుత సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్‌కు అదనంగా లక్ష టన్నుల ఎరువులను కేటాయించడానికి కేంద్రప్రభుత్వం అంగీకరించిందని రాష్ట్ర వ్యవసాయ, పశుగణాభివృద్ధి శాఖా మంత్రి శ్రీ పి తిమ్మారెడ్డి నేటి ఉదయం ఇక్కడ వెల్లడించారు.

రాష్ట్రానికి ప్రస్తుత సంవత్సరానికి 15 లక్షల టన్నుల ఎరువులు అవసరం కాగా 8.50 లక్షల టన్నుల ఎరువులను సప్లయి చేయడానికి కేంద్రం ఇదివరకే వాగ్దానం చేసింది. ఇందులో 7.50 లక్షల టన్నుల సరుకును ఆంధ్రప్రదేశ్‌కు పంపించివేసింది. అయితే 5.77 లక్షల టన్నుల సరుకు మాత్రమే ఇంతవరకు రాష్ట్రానికి అందింది.

నిన్నటే ఢిల్లీనుంచి ఇక్కడకు తిరిగి వచ్చిన శ్రీ తిమ్మారెడ్డి నేటి ఉదయం విలేఖరులతో మాట్లాడుతూ తాము ఢిల్లీలో ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు ఎరువుల కోటాను పెంచే విషయాన్ని గురించి కేంద్ర ఆహార, వ్యవసాయమంత్రిత్వశాఖ అధికారులతో చర్చించామని చెప్పారు. ఈ చర్చల ఫలితంగా ఆంధ్రప్రదేశ్‌కు అదనంగా లక్ష టన్నుల ఎరువుల అదనంగా సప్లయి చేయడానికి కేంద్రం అంగీకరించిందని, ఆయన తెలిపారు.

కేంద్రం, రాష్ట్రాలకు కేటాయిస్తున్న ఎరువుల కోటా సంతృప్తికరంగా లేదన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తంచేశారు. ఈ కోటా పెంచవలసిన అవసరాలు ప్రాతిపదికగా జరగడం లేదన్నారు.

ఎరువుల బ్లాక్ మార్కెటింగును గురించి శ్రీ తిమ్మారెడ్డి ప్రస్తావిస్తూ, దీనిని నిరోధించడంకోసం ప్రత్యక్షంగా ముందుకొచ్చి వ లాభాన్ని ఇవ్వాలన్నారు. గత ఏడాది ఎరువుల బస్తా కంట్రోలు ధర రు. 40 లు ఉండగా బ్లాక్‌మార్కెట్‌లో 120 రూపాయలకు అమ్మినట్లు ఆయన చెప్పారు.

కేంద్రం సప్లయి చేస్తున్న క్రిమిసంహారక ఔషధాలు అంత నాణ్యంగా ఉండడం లేదని ఆయన విమర్శించారు. ... సామగ్రి నాణ్యాన్ని పెంపొందించుకునే అవసరాన్ని కేంద్ర ఆహార, వ్యవసాయశాఖ అధికారుల దృష్టికి తీసుకొని వచ్చామన్నారు. రైతులకు నాణ్యమైన మందులను సప్లయి చేయవలసి ఉన్నదని అన్నారు.

ప్రభుత్వ నిర్ణీత ధరలకు వ్యవసాయోత్పత్తులను ధరలను నిర్ణయించేటప్పుడు ప్రధానంగా ఉత్పత్తి వ్యయాన్ని పరిగణనలోకి తీసుకోవలసి ఉంటుంది ఆయన చెప్పారు.

పంటసరాలలో ప్రభుత్వమువారు కిలో ఒకటి 120 పైసలకు అమ్ముతున్నారని చెప్పగా ఆ విషయాన్ని తాను పరిశీలిస్తానని ఆయన హామీ యిచ్చారు. ... సమావేశంలో పాలనసరఫరా, దని ధరను గురించి చర్చించగలమన్నారు.

శింగరకొండ తిరునాల

తేదీ 25-3-67

గుంటూరు జిల్లా ఒంగోలు తాలూకా శింగరకొండ మహాక్షేత్రమునందు వెలసియున్న శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి వారి తిరునాలమహోత్సవం తేది 25-3-67 శనివారం జరుగును. ప్రత్యేక ప్రయాణ సౌకర్యములు మంచినీటి వసతులు గలవు. భక్తులెల్లరు విచ్చేసి శ్రీ స్వామివారిని దర్శించి తిరునాల జయప్రద మొనర్ప కోరుచున్నాము.

శింగరకొండ, 11-3-67

కె. ఋచ్చయ్య, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

శక్తిని చూపుతు మా లాంపు



స్పష్టము, ప్రకాశము, నిలకడగల వెలుగునకు, బెంగాల్ లాంపులకు మించినవి వేరే లేవు. మా లాంపులన్నీ, మీరు మెచ్చేంత చక్కగా ప్రతి ఘట్టంలో విశ్వాసపాత్రంగా పనిచేసేట్లు తయారు చేయబడినవి.

దేశ ఉత్పత్తుల్లోకి మేలైన

బెంగాల్

ఎలక్ట్రిక్ లాంపులు

ఆంధ్రప్రదేశ్‌కు సోల్ ఏజెంట్లు:

మెసర్స్ జి. ఎ. పరశురాం అండ్ కంపెనీ,

"బెంగాల్ హవుస్", వికోరియా హాస్పిటల్ రోడ్డు, అబిడ్సు, హైదరాబాద్-4.





ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

ప్రకటన నెం. 22 (1966 67)

ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రికల్ సబార్డినేట్ సర్వీసు నందు ఈ క్రింద వివరింపబడిన ఉద్యోగము లకు నరాసరి రిక్రూట్‌మెంటుద్వారా నియమించ పండుటకై 11.4.1967 సా. 5 గంటల వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

	తెలంగాణాకు మాత్రం	అందరు పోటీ చేయుటకు
జూనియర్ ఇంజనీర్స్ ఎలెక్ట్రికల్	114	226
జూనియర్ ఇంజనీర్ మెకానికల్స్	16	34
జూనియర్ ఇంజనీర్ (టెలి కమ్యూనికేషన్స్)	4	6

తెలంగాణా ప్రాంతమునకు కేటాయించ బడిన ఉద్యోగములు, తెలంగాణా ప్రాంతము నందు 15 ఏండ్లు లేక అంతకుపైన నివాస అర్హత అభ్యర్థులచే భర్తీ చేయబడును.

అర్హతలు : గుర్తింపబడిన యూనివర్సిటీ నుండి ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ మెకానికల్ ఇంజనీరింగ్ లేక టెలికమ్యూనికేషన్స్ నందు ఉద్యోగావసరములకు తగిన— బి. ఇ. డిగ్రీ లేక ఎ.ఎం.ఐ.ఇ. లో కొన్ని ప్రత్యేక సబ్జక్టు లయందు 'ఎ' మరియు 'బి' సెక్షనులలో పరీక్ష కావలెను. లేక గిండి కాలేజి ఆవ్ ఇంజ నీరింగునందు ఎలెక్ట్రికల్ / మెకానికల్ ...

... యన్ పోస్టల్ ఆర్డరువుగా మరియు 25 పైసలు స్టాంపు అంటించిన స్వంత చిరు నామాగల 25 cm X 1(cm సైజుగల కవ రును జతపర్చి పంపవలెను. సరిగా పూర్తి చేయని అభ్యర్థనలు పరిశీలింపబడవు.

నిడదవోలు మునిసిపాలిటి
టెండరు నోటీసు

నిడదవోలు మునిసిపాలిటీకి 1967—68 సంవత్సరమునకు ఈ దిగువ వివరించిన వస కరములు సప్లై చేయుటకు సీలు వేసిన టెండర్లు మునిసిపల్ కమిషనరు స్పెషల్ ఆఫీసరువారిచేగాని, వారి అధికారము పొందిన వారిచేగాని ది. 27—3—67 రోజున సోమ వారం సాయంత్రము 4.00 గంటలవరకు తీసుకోబడును. అదేరోజు సాయంత్రము 4.30 గంటలకు టెండర్లు తెరువబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయుకాలములో తెలుసుకొనవచ్చును.

వివరములు	కట్టవలసిన టెండరుడిపాజిట్
1. స్టేషనరీ సామానులు	రు. 50
2. ప్రింటింగుమరియు బైండింగ్‌పని	5
3. లైటింగ్ ఆర్టికల్స్	20
4. కిరసనాయిలు	25
5. గోద్రెజ్ ఫర్నిచరు	50
6. డీసెలు ఆయిలు	50
7. మలేరియా, లార్వాసైడు ఆయిలు (ఇండియన్ ఆయిలు కంపెనీ)	50
8. పబ్లిక్‌హెల్తు ఆర్టికల్స్	25
9. కొబ్బరిమాని	25
10. నైటుసాయిలు డబ్బులు.	100

సి. యస్. రాజశేఖరన్. బి. ఏ.
కమిషనరు & స్పెషల్ ఆఫీసరు,

ప్రత్తిపాడు పంచాయతీ సమితి
టెండరు నోటీసు

... ఆమోదించబడని టెండరుదారుల ధరావత్తు వారికి తిరిగి చెల్లించబడును.

బ్లాక్ డెవలెప్‌మెంట్ ఆఫీసరు,
పంచాయితీ సమితి ఆఫీసు,
ప్రత్తిపాడు, తే. 4—5—67.

ఏజెంట్లు కావలెను

ప్రకటన

వ్యాపార విషయములు

... try/APF 7 P.B. 1.62, Delhi-6

ఏజెంట్లు కావలెను

... Kashmir Beauty House P. B. 83, Jallundur-4

మార్కాపురం మునిసిపాలిటి
టెండరు నోటీసు

మునిసిపల్ ఆఫీసు,
మార్కాపురం
తే. 10.3.67

సం) కె.ఎ.వి.శివరామశర్మ
సెక్రెటరీ అండు స్పెషల్ ఆఫీసరు.

ఎనిమిది ప్రతిపక్షాలకు పి. ఎస్. పి. ఆహ్వానం

న్యూఢిల్లీ, మార్చి 14 : పార్లమెంటులోనూ, శాసనసభల్లోనూ కలిసి కట్టుగా పని చేయుడానికి అంగీకరించవలసిందని ఎస్ ఎస్ పి. ఫార్వర్డ్ బ్లాక్, రిపబ్లికన్ పార్టీ, ఆర్ ఎస్ పి, పెజంట్స్ అండ్ వర్కర్స్ పార్టీ, బంగ్లా కాంగ్రెస్, డి ఎం కె, జనతా పక్షం (మైసూరు) పార్టీలను ప్రజాసోషలిస్టుపార్టీ నేడు కోరింది

ప్రజాసోషలిస్టు పార్టీలో కలిపి ఈ తొమ్మిది పార్టీలకూ చెందినవారు లోక్‌సభలో మొత్తం 75 మంది సభ్యులున్నారు.

పార్లమెంటులోను, శాసనసభల్లోనూ 'సమపక్ష సంఘటన' ను ఏర్పాటు చేయ డానికి సహాయపడవలసిందని, కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. రాజేశ్వరరావు పంపిన ఆహ్వానాన్ని తిరస్కరిస్తూ, పి.ఎస్.పి. ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రేమ భాసిన్ పై ఎనిమిది పక్షాలకు వ్రాసిన లేఖలతోబాటు మరొక లేఖ వ్రాశారు.

జాతీయతత్వం, ప్రజాస్వామ్యం, మతాతీత వ్యవస్థ, సామ్యవాదాలపట్ల ఒకరకమైన సదుద్దేశాలు కలిగినపార్టీలు, గ్రూపులు, వ్యక్తులతో పార్ల మెంటులో ఒక సంయుక్త పక్షాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించాలని కోరుతూ, పి.ఎస్.పి. జాతీయ కార్యనిర్వాహక వర్గం చేసిన తీర్మానాన్ని అనుసరించి పై ఎనిమిది పక్షా లకు ఆహ్వానాలు పంపటం జరిగింది.

ఎనిమిది రాష్ట్రాలలో కాంగ్రెస్ పొందిన పరాజయాన్ని గురించి, లోక్‌సభలో కాంగ్రెస్ మెజారిటీ విపరీతంగా తగ్గిపోవటం గురించి శ్రీ ప్రేమభసిన్ ఆ పార్టీలకు వ్రాసిన లేఖల్లో ప్రస్తావించారు.

సామ్యవాదం వైపుగా ప్రజాస్వామ్య బద్ధంగా సాగించగల పురోగతిలో నమ్మకంగల లక్ష్యశుద్ధిగల ప్రత్యామ్నాయశక్తులను ప్రజల ముందుంచటం ప్రస్తుతతరుణంలో అత్యవసర మని పి.ఎస్.పి. విశ్వసిస్తున్నదని. పెక్కు రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్ప డిన ఈ తరుణంలో ఈ పక్షాలు నిర్వహించ గల పాత్ర ప్రాముఖ్యం పెరిగిందని శ్రీ ప్రేమ భాసిన్ తమలేఖలో వివరించారు.

సివిల్ సప్లయి అధికారుల చర్యలు
శ్రీ తెన్నేటి విమర్శ

హైదరాబాదు, మార్చి 14 : బియ్యం మూటలు నెత్తిపై పెట్టుకొని పోతున్న ప్రజలపై సివిల్ సప్లయి శాఖ అధికారులు "అమానుషంగా" వ్యవహరిస్తున్న విషయాన్ని రాష్ట్ర సివిల్ సప్లయిల మంత్రి శ్రీ వి. బి. రాజు దృష్టికి తెస్తూ పార్లమెంటు సభ్యుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం ఆయనకు ఒక లేఖ వ్రాశారు.

మధ్య తరగతివారు, బీద వర్గాల ప్రజ లపై సివిల్ సప్లయి అధికారులు చేయి చేసు కుంటున్నారని కూడా శ్రీ తెన్నేటి తన లేఖలో ఆరోపించారు.

"ప్రజలకు అవసరమైన మేరకుబియ్యం సప్లయిచేయలేకపోతేపోయేవారిపట్ల క్రూరంగా వ్యవహరించకుండా నివారించ వలసిందిగా" ఆయన కోరారు.

శ్రీ తెన్నేటి తమ లేఖలో ఇలా పేర్కొ న్నారు : "రైల్వే ప్లాట్‌ఫారముల వద్ద ప్రజలు బియ్యం మూటలు నెత్తిన పెట్టుకొని పోతుండగా వారి పట్ల క్రూరంగా వ్యవహ రిస్తూ, అధికారులు వారిపై చేయి చేసుకొన డం తునిలో నేను స్వయంగా చూశాను. ప్రజలకు బియ్యం సప్లయి చేయలేక పోతే పోయే, ఈ క్రూర చర్యల బారి నుంచిఅయినా వారిని తప్పించవచ్చు.

"గోదవరి — విశాఖపట్నం జిల్లాల మధ్య బియ్యం రవాణాకు ఆంక్షలు లేవని ప్రభు త్వం చెబుతున్నది. కాని ఆహార ధాన్యాలు తీసుకుని పోయే పురుషులు, స్త్రీలు, పిల్ల లపై విచక్షణా రహితంగా చేయి చేసుకోవ డం జరుగుతున్నది. పట్టు బద్దమైన రేష నింగ్ ఉన్నట్టు పేర్కొనే విశాఖపట్నంలో కూడా రేషన్ కార్డులు కాని, రేషన్ బియ్యం కాని లేని వందలాది మంది ప్రజలు నాకు తెలుసు.

"అందువల్ల దయచేసి, ఈ సమస్యను అధికారుల సౌలభ్యం దృష్ట్యా కాక, మధ్య తరగతి వారు, బీద ప్రజల అవసరాలదృష్ట్యా పెట్టుకొని పరిశీలించండి—బియ్యం కిలో గ్రాము 120 పైసలు, 150 పైసల ధరకు మాత్రం లభ్యమవుతున్న విషయం బహుశా మీకు తెలిసే ఉండవచ్చు. రాజమండ్రి, విజయ వాడ, ఏలూరు, ఇతర ప్రాంతాలలో కూడా పరిస్థితి ఇదే విధంగా ఉంది.

"అక్రమ నిల్వ దారులు ఏ విధంగా మన గలుగుతున్నారు? ఎవరి సహాయంతోటి? కాంగ్రెసేతర ప్రభుత్వాలు నెలకొన్న పశ్చిమ బెంగాల్, మద్రాసు, ఇతర ప్రాంతాలలో అక్రమ నిల్వదారులు తమ నిల్వను ఏ విధంగా విడుదల చేస్తున్నారు. ఈ రాష్ట్రంలో ఆ విధంగా జరిగేటట్టు చూడలేరా?

భీమసింగి వద్ద చక్కెర ఫ్యాక్టరీ
శ్రీ పి. ఎల్. ఎన్ రాజు శంకుస్థాపన

విజయనగరం, మార్చి 14 : విశాఖపట్నం జిల్లాలో ఇప్పుడున్న నాలుగు సహకార చక్కెర ఫ్యాక్టరీలుగాక మరొక సహకార చక్కెర ఫ్యాక్టరీ నెలకొనబోతున్నది. ఈ ఫ్యాక్టరీ యం త్రాలకు కట్టడాలకు, 223 లక్షల రూపా యలు ఖర్చుకాగలదని భావిస్తున్నారు.

ఫ్యాక్టరీ డైరెక్టర్ల బోర్డు అధ్యక్షుడు శ్రీ పి. లక్ష్మీ నరసింహరాజా నిన్న భీమసింగి వద్ద ఫ్యాక్టరీకి శంకుస్థాపనచేశారు.

ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ శ్రీ బి. సత్య నారాయణ విలేఖరులలో మాట్లాడుతూ ఆరంభంలో రోజుకు 1250 టన్నుల చెరకు ఆడగలదని, తర్వాత రోజుకు 2000 టన్నుల చెరకు ఆడుతుందని చెప్పారు. విజయ నగరం, భీమునిపట్నం, శృంగవరపుకోట చెరకు రైతులకు ఈ ఫ్యాక్టరీవల్ల ప్రయోజనం కలుగుతుంది. (స్వ.వి.)

నెలాఖరులో ఎ.ఐ.సి.సి.సమావేశం
కామరాజ్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 12 : అఖిల భారత కాంగ్రెసు కమిటీ సమావేశం వచ్చే నెలాఖ రున సమావేశం అవుతుందని నేడు కాం గ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజు ఇక్కడ ప్రకటించారు.

కార్యవర్గం త్వరలో సమావేశమై ఎ. ఐ. సి. సి. సమావేశానికి ఖచ్చితంగా తేదీని నిర్ణయించగలదని ఆయన అన్నారు.

పార్టీ ఎన్నికలలో బాగా ఓటమి చెం దిన కారణాలను ఎ. ఐ. సి. సి. చర్చిస్తుంది. దేశ ఆర్థిక సమస్యలను ప్రధానంగా ధరల పెరుగుదలను గురించి కూడా చర్చించే అవ కాశం ఉంది.

కాంగ్రెసు కార్యవర్గ సమావేశం తేదీని ఖరారు చేయుటకై ఇంకా నాలుగైదు రోజులు తాము ఢిల్లీలో ఉండ గలమని శ్రీ కామరాజు పేర్కొన్నారు.

అనంతరం మద్రాసు వెళ్ళగలమని తెల పారు.

నేడు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఆర్థిక కార్యక్రమం, అమలు వెంటనే సంబంధించి, పునః పరిశీలన జరుగు తుందని శ్రీ కామరాజు అన్నమాటలను ఒక విలేఖరి ప్రస్తావించి, ఈ పునః పరిశీలనను ఏ. ఐ. సి. సి. సమావేశం జరుపుతుందా అని ప్రశ్నించారు.

ఈ విషయం కార్యవర్గం కూడా పరిశీలించ వచ్చునీ ఎ. ఐ. సి. సి. తదుపరి పరిశీలన చేయటం జరుగుతుందని ఆయన సమా ధానం చెప్పారు.

కార్యవర్గం, నాయకత్వపు ఎన్నికలలో ఇంత వరకు తీరిక లేక ఈ విషయం చర్చించ టకు వీలు లేక పోయిందని కాంగ్రెసు అధ్యక్షులు ప్రకటించారు.

ఫ్రెంచి ఎన్నికలు : డిగోల్ వర్గానికి ఒక్క ఓటు మెజారిటీ

పారిస్, మార్చి 13 : ఫ్రాన్స్ సార్వత్రిక ఎన్నికలలో డిగోల్ వర్గం అతి కష్టం మీద పార్లమెంటులో ఒక్క స్థానం మెజారిటీ నిలుపుకొనగలిగింది.

మొత్తం 486 స్థానాల్లో స్పష్టమైన మెజారిటీ రావడానికి అవసరమైన 245 స్థానాలు డిగోల్ వర్గానికి లభించినవి.

అయితే ఇండిపెండెంట్లు పెక్కు మంది డిగాల్ ప్రభుత్వానికి అనుకూలంగా వోటు చేస్తారు కనుక తమకు పరిపాలనా నిర్వ హణకు కావలసిన మెజారిటీ లభ్యం కావడం తథ్యమని సమాచార శాఖా మంత్రి అన్నారు.

ఏ పార్టీకి చెందని 12 మంది ఇండి పెండెంట్లు జాతీయ అసెంబ్లీకి ఎన్ని కైనారు. పాత అసెంబ్లీలో డిగోల్ వర్గానికి 48 స్థానాలు మెజారిటీ ఉంది.

ఫ్రెంచి విదేశాంగ మంత్రి మురివ్‌కేవ్ డి మార్విల్, విదేశాంగ శాఖ సహాయ మంత్రి జీన్‌చార్ బోవెల్‌లు ఎన్నికలలో వోడిపోయారు.ర

"రోజులు మారుతున్నాయి. మనం అను కునేదానికంటె త్వరగా మారుతున్నాయి. దయచేసి చేయ గలిగిన విషయాన్ని గురించి పరిశీలించి, ప్రభుత్వం నిల్వల నుంచి బియ్యం మార్కెట్‌లోకి వచ్చేటట్టు చూడాలి. మీ సివిల్ సప్లయి అధికారులను మరింత శౌర ధర్మంతో, ఆచరణాయుత పద్ధతిలో వ్యవహ రించమని, పరిస్థితి తీవ్రతను గమనించ మని దయచేసి సలహా ఇవ్వండి"

కాంగ్రెసేతర ప్రభుత్వాలపట్ల సానుభూతి, సద్భావంముఖ్యం
జయప్రకాశ్ విజ్ఞప్తి: కాంగ్రెసుపార్టీ గుణపాఠం నేర్చుకున్నట్లు లేదని విమర్శ

మిడ్నపూర్, మార్చి 13 : "జాతీయ జీవితంలోని పెక్కు రంగాలలో అవ్యవస్థను వారసత్వంగా" పొందిన కాంగ్రెసేతర ప్రభుత్వాలు సంక్లిష్టమైన కర్తవ్యాన్ని నిర్వహించవలసి ఉన్నందున, వాటిపట్ల సానుభూతి, సద్భావంచూపి సహకరించటం అవసరమని శ్రీ జయప్రకాశ్ నారాయణ నిన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

ఈ రాష్ట్రాలలో కాంగ్రెసు పార్టీ నిర్మాణాత్మకమైన ప్రతిపక్షంగా వ్యవహరించా లనీ, అది కేవలం పార్టీ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పని చేయరాదనీ కూడా ఆయన తికేటిపట్ల ఏర్పాటైనపశ్చిమ బెంగాల్ గాంధి స్మారక నిధి వార్షిక మహా సభలో ప్రసంగిస్తూ అన్నారు.

"అసమర్థమైన ప్రణాళికలు, అభివృద్ధి" ప్రజలు ఈనాడు ఆర్థికంగా ఎదుర్కొం టున్నఇబ్బందులకు కారణమని శ్రీ జయ ప్రకాశ్ చెప్పారు.

"ప్రజలతో సన్నిహిత సంబంధం కల కాంగ్రెసేతర ప్రభుత్వాలు, ప్రణాళికలను వాస్తవికతకు అనుగుణంగా రూపొందించి, ముందు జరుగవలసిన పనులు ముందు జరి గేట్టు చూస్తాయని నేనాశిస్తున్నాను. వ్యవ సాయానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలి. పారి శ్రామిక రంగంలో, ఉపాధికల్పన ప్రధా నోద్దేశంగా ఉండే పరిశ్రమలకు ప్రాముఖ్యం ఇవ్వాలి" అని శ్రీ నారాయణ అన్నారు.

భారతదేశం చిరకాలం మనగలదనే కాక, అంతర్గతంగా దనికి గల జవసత్వాలు సమిష్టివిజ్ఞతకూడా ఈఎన్నికలలో నిరూపితం అయ్యినవని ఆయనతెల్పారు. ఆయా పార్టీలు తమ జయాపజయాలను పురస్కరించుకుని ఎలా వ్యవహరించేది కేవలం వాటిపైనే ఆధారపడి ఉంటుందన్నారు.

కాంగ్రెసు పార్టీ ఈనాటికీ అఖిలభారత పక్షాలన్నిటిలోనూ పెద్దదిగా ఉన్నదనీ, అందు వల్ల అది అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంగా ఉన్నా, దాని చర్యలు దేశ భవితవ్యాన్ని చాలా వరకు నిర్ణయించగలుగుతాయనీ వివరిం చారు.

ఎన్నికలనుంచి కాంగ్రెసు పార్టీ సరియైన గుణపాఠాలు నేర్చుకుని ఉన్నట్టు కనిపించక పోవడటం విచారకరమని శ్రీనారాయణ అన్నారు.

కాంగ్రెసు పరాజయానికి శ్రీ కామరాజు అన్నట్టు ధరల పెరుగుదల, ఆహార కొరత మాత్రమే కారణం కాదనీ, నిజానికి ఇవి అపసవ్యమైన ప్రణాళికలు, తప్పుడు ఆర్థిక విధానాలకు ఫలితాలు మాత్రమేననీ ఆయన తెల్పారు. "పార్టీ అత్యున్నత వర్గాలలోనూ, పరిపాలనలోనూ అవినీతిని సిగ్గులేకుండా సహి స్తూండటం" కూడా కాంగ్రెసు పరాజయా నికి ఒక ముఖ్య కారణమనీ, అదే అధికార దాహానికి దారితీసిందనీ వివరించారు.

పార్టీ వర్గాలలో అవినీతిని నిర్మూలించ డానికి కాంగ్రెసు నిశ్చయించుకున్నదనడానికి గాని, కనీసం అధికార దాహం తగ్గిందన డానికిగాని, ఎలాంటి సూచనలు కనిపించటం లేదని శ్రీనారాయణ అన్నారు. దీర్ఘకాలం అధికారంలో ఉండటంవల్ల కాంగ్రెసు పార్టీ మరొక అవలక్షణాన్ని అలవరచుకున్నదని, అల్లరి జరిగితే తప్ప ప్రజాభిప్రాయాన్ని పూర్తిగా విర్లక్ష్యం చేయటమే ఆ అవలక్షణ మనీ అయన వివరించారు.

కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెసు పార్టీకి అధికారచ్యుతి కలిగితే, భారత ప్రజాస్వామ్యా నికి, కాంగ్రెసుకు కూడా మేలు జరుగు తుందని పార్వతీక ఎన్నికలకు ముందు తాను ఆశాభావం వ్యక్తం చేశాననీ, ఈ ఎన్నికల్ని భారత ప్రజాస్వామ్యాన్ని ఎంతో పటిష్టం చేసినప్పటికీ, ఆ పార్టీలో ఆత్మ పరిశోధన, పునరుజ్జీవనం ప్రారంభం కాకపోతే, శోచ నీయమైన పరిస్థితిగా భావించవలసి ఉంటుం దనీ శ్రీ నారాయణ అన్నారు.

"దీని అర్థం కాంగ్రెసేతర పక్షాల పరి స్థితి అంతా ప్రశంసనీయంగా ఉన్నదనికాదు. మొదటి విషయం ఎన్నో పార్టీలు ఉన్నాయి. వాటి మధ్య విభేదాలు కూడా ఎక్కువగా ఉన్నాయి. అత్యంత ఆశ్చర్యకరమైన ఫలితం సాధించిన మద్రాసు రాష్ట్రం ఇందుకు ఒక మినహాయింపు. ఈ సందర్భంలో ఒరిస్సా ద్వితీయ స్థానం ఆక్రమిస్తున్నది. ఎంతో ఇంగిత జ్ఞానం ప్రదర్శించిన ప్రజలు, మిశ్రమ మంత్రి వర్గాల ఏర్పాటుకే కాక, సమాన భావాలు కల పార్టీల మధ్య శాశ్వతమైన సమైక్యతను సాధించడానికి కృషి చేయగలరని ఆశిద్దాం. ముఖ్యంగా సోషలిస్టు పార్టీలు తత్సంబంధమైన వర్గాలు ఒక కూటమిగాను వ్యక్తి స్వాతంత్ర్యం, స్వేచ్ఛా వ్యాపారం కావా లనే వారు మరొక వర్గంగాను ఏర్పడగలరని నేను ఆశిస్తున్నాను." అని కూడా శ్రీ నారా యన్ విశదం చేశారు.

ఏది ఏమైనా, పెక్కు రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలను ఏర్పాటు చేసేం దుకు, ప్రతిపక్షాలు ముందుకు రావటం సంతోషదాయకమని ఆయన చెప్పారు.

ఇంతకాలం బాధ్యతలు లేకుండా పనిచేసిన ప్రతిపక్షాలు ఇప్పుడు వాస్తవిక పరిస్థితులను ఎదుర్కొని, ఫలితాలు సాధించవలసి ఉంటుం దన్నారు.

కేంద్ర—రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ...

విమానంలో టైమ్ బాంబు?

మద్రాసు, మార్చి 13 : ఇక్కడ విమా నాశ్రయం నుంచి ఒక కార్వెట్ విమానం కల కత్తాకు బయలుదేరనున్న తరుణంలో, ఆ విమానంలో టైమ్ బాంబు ఉన్నట్టు ఎవరో పేరు తెలియని వ్యక్తులు ఇండియన్ ఎయిర్‌లైన్స్ సంస్థ అధికారులకు ఫోను చేయ డం వల్ల, ఆ విమాన ప్రయాణం ఆలస్య మయింది. విమానంలో ఎక్కిన 90 మంది ప్రయాణికులుమదించినేశారు. ఈవిషయంపై పరిశోధన చేస్తున్నారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు :
ఉ॥ 7; మ॥ 1-50 సా॥ 7;]
ఆంగ్లంలో వార్తలు ఉ॥8:
మ॥ 1-30: సా॥ 6: రా॥ 9.

గురువారం, మార్చి 16

హైదరాబాద్-ఎ

405.4 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తి ముక్తావళి 6.50 వాద్యగోష్ఠి 7.15 విజయవాడ వలె 7.45 సుగం సంగీత్ 8.30 విజయవాడ వలె

మ. 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 స్త్రీలకు 1.40 చిత్రపదోసే 2.00 లలిత సంగీతం 2.20 హస్సాన్ మొహమద్

సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 గ్రామలక్ష్మి 5.50 బాలవిహార్ 6.25 ముఖ్య ప్రకటనలు 6.30 వ్యవసాయిక విష యాలు 7.15 దీక్ష 7.30 చతురంగం 7.45 రాగం, తానం, పల్లవి 10.00 ఎమ్. ఎమ్. గోల్‌వాల్కర్ 10.40 జన గణ మన.

హైదరాబాద్-బి

కడప 333.3 మీ
విశాఖపట్నం 322.5 మీ
సా. 5.30 నుండి రా. 10.40 వరకు

ఉ. 6.00 ఎవలె 8.00 ఎవలె

మ. 12.30 ఎవలె 1.00 నేతి శ్రీరామ శర్మ 1.30 ఎ వలె 2.10 గానసుధ 2.20 ఎవలె

సా. 5.30 ఎవలె 7.15 ఎవలె 9.30 ఎ వలె 10.00 నేతి శ్రీరామ శర్మ 10.30 ఎవలె 10.40 జన గణ మన.

విజయవాడ

357.1 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తి ముక్తావళి 6.50 బజారు ధరలు 7.15 నాదస్వరం 8.30 వోలేటి వెంకటేశ్వర్లు.

మ. 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 నాదస్వరం

సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 గ్రామలక్ష్మి 6.15 వాద్య బృందం 6.25 ముఖ్య ప్రకటనలు 6.30 పంటసీమలు 7.15 దీక్ష 7.30 చతురంగం 7.45 రాగం, తానం, పల్లవి 8.40 చిత్రరంగిణి 10.00 వోలేటి వెంకటేశ్వర్లు 10.35 జన గణ మన.

మద్రాసు—ఎ

416.7 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.40 బజారు ధరలు 6.45 సంగీతామృతం 7.35 రాగం, తానం, పల్లవి. 8.20 ఎ. ఎస్. అనంతగోపి లన్ 8.45 గీత మంజరి 10.30 మధుర గీతం

మ. 12.00 కార్మికుల కార్యక్రమం 12.30 ఎ. ఎస్. అనంతగోపాలన్ 1.30 వాద్య గోష్ఠి 1.45 చిత్రగానం

సా. 5.30 సంగీత మంజరి 5.45 రూపకం 6.05 ప్రాంతీయ సెంయిదిగల్ 6.15 చిత్రగానం 7.30 వ్యవసాయదరు లకు 9.15 ... 9.30 గోటు వాద్యం 10.50 చిత్రగానం 11.55 జన గణ మన.

మద్రాసు—బి

211.3 మీ

ఉ. 6.00 ఎవలె 6.45 ఎవలె 7.45 ... 7.30 ఎ వలె

మ. 11.55 ఎవలె 2.00 స్త్రీల కార్య క్రమం

సా. 6.05 ఎవలె 6.20 స్థానిక ప్రక టనలు 6.45 ఎ వలె 7.15 వాద్య సంగీతం 8.15 ... 10.00 ఎవలె 10.35 జన గణ మన.

వేలము అమ్మకపు నోటీసు

ఈ క్రింద తెలుపబడిన డిపోలలో నిల్వయుంచియున్న కలప అడవల్లి డిపో 1967 మార్చి 20, 21 తేదీలలో ప్రతిదినము మధ్యాహ్నము 12 గంటలనుండి ప్రారంభించబడు వేలము పాటలద్వారా విక్రయించబడును.

వివరములు	డిపో పేరు	సుమారు పరిమాణము	వేలము తేది
1. డిపోలో లాటుగా పెట్టబడియున్న గుండ్రని టేకుదుంగలు	అడవల్లి	25000 ఘ.అ.	1967 మార్చి 20 & 21 తేదిలు
2. డిపోలో లాట్లుగా వుంచబడిన వేలుజాతి ఇంజలి కలప	—డిటో—	50000 ఘ అ	
3. డిపోలో లాట్లుగా వుంచబడిన టేకు బల్లీలు	—డిటో—	15000 ఘ.అ.	

కావలసిన యితర వివరములు ఈ క్రింది సంతకముదారుని ఆఫీసు పని దినములలో, ఆఫీసు పని వేళలలో తెలియును.

(యు బి పాటిల్)
డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్,
స్పెషల్ ఫారెస్టు డివిజన్, చంద్రపూర్.

చంద్రపూర్.
తేది 22—2—67.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్
ముషీరాబాద్ : హైదరాబాద్
టెండరు నోటీసు

ఈ క్రింద వివరించిన ప్రకారము 1967—68 సంవత్సరమునకు ఎ. పి. ఎస్. ఆర్ టి. సి. బస్సులు మరియు బస్ షెల్టర్లమీద ప్రదర్శించుటకు ప్రకటనలు సేకరించుటకు ప్రఖ్యాత పబ్లిసిటీ ఏజెంట్లు మరియు అర్హులైన వ్యక్తులనుండి నిర్ణీత ఫారములో సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.

డివిజను	అయిటము	సుమారు సంఖ్య
1. సిటీ డివిజన్	బస్ షెల్టర్లు, బస్సుల లోపలి భాగములు	76 షెల్టర్లు 310 బస్సులు
2. హైదరాబాద్ డివిజన్	బస్సులు & బస్సు షెల్టర్లు	287 "
3. కరీంనగర్ "	"	267 "
4. కృష్ణా "	"	308 "
5. పశ్చిమగోదావరి "	"	201 "
6. గుంటూరు "	"	283 "

ఒక్కొక్క యూనిట్‌కు చెందిన బస్సులకు, బస్ షెల్టర్లకు విడివిడిగా టెండర్లు దాఖలు చేయవలెను. సొమ్ము ఒకటికిరు. 10 — వంతున టెండరు ఫారములు ఆయా డివిజనలు కంట్రోలర్‌నుండి పొందవచ్చును. పూర్తిచేసిన టెండర్లు తేది 20—3—67 తేది మధ్యా హ్నము 12 గంటలలోగా ఆయా డివిజనల్ కంట్రోలర్‌నకు చేరునట్లు పంపవలెను.

జనరల్ మేనేజరు.

చర్మవ్యాధులచే

బాధపడువారికి ముఖ్యవిషయం
మహా ప్రధాన వైద్యులు
ఆర్ శంకరనారాయణక్ B.A.B.L.

ప్రసిద్ధ సిద్ధ వైద్యులు చర్మవ్యాధుల నిపుణులు, ఈ క్రిందికేంద్రములకు వస్తున్నారు. తామర, తెల్లమచ్చలు, చిడుము నవాయువగైరావ్యాధులు గలవారు వారిని సంప్ర దించి, ఔషధములు పుచ్చుకోనండి.

గుంటూరు : 15 మార్చి—ఉడిపి శ్రీకృష్ణ భవన్ రైల్వే స్టేషన్ రోడ్.
విజయవాడ: 16 & 17 మార్చి—మాడరన్ కేప్, సామారంగం చౌక్.
ఏలూరు : 18 మార్చి—వసంత మహల్.
తాడేపల్లి గూడెం : 19 మార్చి—శాంతి నివాస్, రైల్వేస్టేషన్ సమీపము.
రాజమండ్రి : 20 మార్చి—శాంతినివాస్. మెయిన్ రోడ్.
సంప్రతించువేళలు: ఉ. 8—12 & సా.2—5

ANANDA VAIDYA SALAI
PALNI (s. i.

బాపట్ల మునిసిపాలిటీ
ప్రకటన

బాపట్ల మునిసిపాలిటీవారిచే కొత్తగా నిర్మిం పబడిన 12 మార్కెట్టు షాపులు (బస్‌స్టాండు ప్రక్కన)లో ది. 1—4—1967 మండి 31—3—1970 వరకు వ్యాపారంచేసుకొను టకుగాను గుత్తకు తీసుకును హక్కును బాపట్ల మునిసిపల్ ఆఫీసునందు ది. 23.3.1967 గురువారము సాయంత్రం 3 గంటలకు జరు గుతున్నా మరియు అవసరమైనచో మరుసటి తేదీలయందును మునిసిపల్ కమిషనరుగారిచేగాని లేక వారి అధికారము పొందినవారిచేగాని బహి రంగంగా వేలము వేయబడునని ఇందుమూల ముగా తెలియపర్చడమైనది. వేలము పాటల షరతులు మునిసిపల్ ఆఫీసు పనిచేయుకాల ...

(సం) ఎన్ వి సుబ్బారావు

'సంజీవరెడ్డిని మినహాయించడానికి బ్రహ్మానందరెడ్డి కారణం కాదు'
పత్రికా వార్తలపై శ్రీ తిమ్మారెడ్డి ఖండన

("ఆంధ్ర పత్రిక" ప్రతినిధి) హైదరాబాదు, మార్చి 14

శ్రీ నీలం సంజీవరెడ్డిగారిని కేంద్ర మంత్రివర్గం నుంచి మినహాయించడంలో శ్రీ బ్రహ్మానందరెడ్డిగారికి ఎలాంటి సంబంధమూ లేదని వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి ప్రకటిస్తూ ఈ విషయమై మద్రాసు నుంచి వెలువడే ఒక దినపత్రికలో ప్రచురితమైన వార్తను నిశితంగా ఖండించారు.

శ్రీ నీలం సంజీవరెడ్డిని కేంద్ర మంత్రి వర్గంనుంచి మినహాయించడంలో శ్రీ బ్రహ్మా నందరెడ్డి మాట చెల్లి ఉంటుందని ఆ దిన పత్రిక వ్రాసింది.

పార్లమెంటరీ కాంగ్రెసుపార్టీ నాయకు రాలిగా ఎన్నిక కావడానికి శ్రీమతి ఇందిరా గాంధికి అత్యధికమైన మెజారిటీ ఉందని, అయితే పోటీ నివారించడానికి ఏకగ్రీవ ఎన్నిక జరగడానికి కొందరు నాయకులు ఇచ్చిన సలహా పాటించబడిందని ఆయన చెప్పారు.

శ్రీ మొరార్జీదేశాయ్‌వంటి వ్యక్తిని మంత్రి వర్గములో చేర్చడంవల్ల మంచి బలం చేకూరి నదని ఆయన అన్నారు.

డాక్టర్ చెన్నారెడ్డిని క్యాబినెట్ మంత్రిగా చేయడంవల్ల ఢిల్లీలో ఇతర రాష్ట్రాలకు చెందినవారు, ప్రభుత్వ అధికార్లతోసహా అం దరూ హర్షం వెలిబుచ్చారని, శ్రీ చెన్నారెడ్డి అంటే ప్రతి ఒక్కరికి సదభిప్రాయం ఉన్న దని ఆయన చెప్పారు.

వారసుడు ఎన్నికయ్యేవరకు తాము ఏ.పి.సి.సి. అధ్యక్షుడుగా కూడా ఉండగలనని ఆయన తెలిపారు. అయితే ఏ.పి.సి.సి. అధ్యక్ష పదవికి రాజీనామా ఇచ్చి మరొక తగిన వ్యక్తి ఎన్నికకు అవకాశం కల్పించాలను కుంటున్నామన్నారు.

నామా ఫలితంగా శ్రీకాకుళం పార్లమెంటరీ సీటుకు జరిగే ఉప ఎన్నికలో మాజీ కేంద్ర మంత్రి శ్రీ దమోదరం సంజీవయ్యను నిల బెట్టవచ్చునని శ్రీకాకుళంనుంచి తమకు సూచ నలు వచ్చాయని చెప్పారు. ఈ ఉప ఎన్నికలో ఎవరు పోటీచేయాలన్న విషయాన్ని గురించి తాము ఇంకా ఆలోచించలేదన్నారు. నిర్ణయాన్ని తీసుకోవడానికిముందు ఆలోచించవలసిన విష యాలు చాలా ఉన్నాయన్నారు. చివరకు కాంగ్రెసు అధిష్ఠానవర్గం ఆమోదాన్నికూడా పొందవలసి ఉంటుందని ఆయన చెప్పారు.

శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ ములో కాంగ్రెసు అభ్యర్థి ఓటమిపై వ్యాఖ్యా నిస్తూ "మాకు మేమే" ఎంతో హాని చేసు కున్నాం, లేకపోతే గెలిచి ఉండేవాళ్ళం" అని ఆయన సమాధానమిచ్చారు.

శాసనసభలో ఏక్షైనా అంకంపై నిబంధ నలను తయారుచేయడంవల్ల మంత్రులు, సాధారణంగా ఎం.ఎల్.ఏ.లు అంత శ్రద్ధగా ఉండడంలేదని ఆయన అన్నారు. ఈ నిబంధ నలు ఎందుకు చెల్లవని ప్రశ్నించినప్పుడు మాత్రం వారు ఎదుర్కోలుకు లోనుకావలసి వస్తోందన్నారు. ఈ నిబంధనలను శాసనసభలో ప్రవేశపెట్టేముందు అధికారులు సరిగ్గా పరిశీలించడం లేదన్నారు.

గతంలో తాము ఎనిమిది జి. ఓ. లను కమ గొన్నామని, ఇవన్నీకూడా అధికారులకు రక్షణ కల్పించేవేనని ఆయన చెప్పారు. ...

శ్రీకాకుళం నుంచి శ్రీ సంజీవయ్య పోటీ?

రాష్ట్ర మంత్రివర్గం విస్తరణ
(1 వ పేజీ తరువాయి)

(1 వ పేజీ తరువాయి)

పోటీకి కాంగ్రెస్ విల వెడలొందని, ఇందు నిమిత్తం కేంద్ర ఎన్నికల సంఘానికి సిఫా ర్సులు చేయడానికి రాష్ట్ర కాంగ్రెస్ ఎన్ని కల సంఘం ఈ నెల 17వ తేదీన సమావేశ మవుతుందని ముఖ్యమంత్రి చెప్పారు.

కేంద్ర కాంగ్రెస్ పార్లమెంటరీ పక్ష నాయకత్వ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగిందనీ, ఎన్నిక అయినాక శ్రీమతి ఇందిరాగాంధి ఆయా రాష్ట్రాల నుంచి తమ మంత్రి మండలికి సభ్యులను తీసుకొనే ముందు ఆయా రాష్ట్ర నాయకులను సంప్రతించడం సహజంగా జరిగేదని, అదే విధంగా ఇపుడు జరిగిందనీ మరో ప్రశ్నకు బదులుగా ముఖ్యమంత్రి చెప్పారు

ఆంధ్ర నుంచి కేంద్ర మంత్రి మండలిలో ప్రాతినిధ్యం మీకు తృప్తి నిచ్చిందా ! అని అడగా, "ఆంధ్రకు తగిన ప్రాతినిధ్యమే లభించిందని" ఆయన సమాధానమిచ్చారు.

కాంగ్రెసేతర ప్రభుత్వాలు వచ్చిన చోట ధరలు తగ్గుతున్నాయి కదా ! అని అడగా, "వాటి విలకడ చూడవలసి ఉంటుంది" అని అన్నారు.

ధరల తగ్గుదలకు గట్టి చర్యలు సత్వరం తీసుకోవలసి ఉంటుందన్నారు.

మిమ్మల్ని కేంద్ర మంత్రి వర్గంలో చేర మని ఆహ్వానించడం జరిగిందా ? అని ఒక విలేఖరి ప్రశ్నించగా, అలాంటి ప్రశ్నలు అడగ వద్దని ముఖ్యమంత్రి అన్నారు. ఒక వేళ ఎవ రైనా ఆహ్వానించినా, ఇవతలి పక్షం వారు వెళ్ళడానికి సిద్ధంగా ఉండాలికదా అని కూడా ఆయన అన్నారు.

రాష్ట్రం నుంచి అదనంగా బియ్యం సర ఫరా చెయ్యమని శ్రీ నంబూద్రిపాద్ నుంచి మీకు లేఖ ఏమైనా వచ్చిందా అని అడగ్గా ఆ విషయం తామింత వరకు అడగలేదనీ, కాంగ్రె సేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలకు కూడా వీలయినంత వరకు సహకరించి ... రాష్ట్రం సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు.

రాజస్థాన్‌లో రాష్ట్రపతి పాలన

అసెంబ్లీ సస్పెన్షన్ : మంత్రివర్గం ఏర్పాటుకు సుఖాడియా వైముఖ్యంపై రాష్ట్రపతి చర్య

న్యూఢిల్లీ, మార్చి 13 :

రాజస్థాన్ పరిపాలనా బాధ్యతలను రాష్ట్రపతి నేటి రాత్రి స్వీకరిస్తూ, కొత్తగా ఎన్నికైన శాసనసభను సస్పెండు చేశారు.

రాష్ట్రంలో గల శాంతి భద్రతల దృష్ట్యా అందునా ప్రత్యేకించి జైపూర్‌లోగల పరిస్థితుల దృష్ట్యా మంత్రివర్గాన్ని ఏర్పాటుచేసి బాధ్యతలను స్వీకరించరాదని ముఖ్యమంత్రి పదవిని చేబూననున్న శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా నిర్ణయానికి వచ్చినందున శ్రీమతి ఇందిరాగాంధీ కొత్తమంత్రివర్గం తొలిసమావేశంలో ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు

రాజ్యాంగం 356 అధికరణ ప్రకారం రాష్ట్రపతి ఈ ఉత్తర్వును జారీ చేశారు.

అయితే రాష్ట్రపతి ప్రకటనలో రాజస్థాన్ శాసన సభను ఎంత కాలం సస్పెండు చేసిది పేర్కొనలేదు.

రాజ్యాంగం ననుసరించి మొదటి పర్యాయం శాసన సభను ఆరు మాసాలు సస్పెండు చేయవచ్చునని దేశీయాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్ చెప్పారు.

ఈ సస్పెన్షన్ పరిమితిని మూడు సంవత్సరాల కాలం పొడిగించవచ్చునన్నారు.

గత ఎనిమిది, పది రోజులుగా అక్కడ ప్రతిపక్షాలు అల్లరులు జరిపిస్తున్నారు. ఫలితంగా తొమ్మిది మంది మృతి చెందారు. పోలీసు అధికారులతో సహా 150 మందికి గాయాలయినాయని, వారిలో కొంత మందికి తీవ్రంగా గాయాలయినాయని శ్రీ చవాన్ చెప్పారు.

గత వారం, పది రోజులలోను ఆవేశపూరిత గాయపడడం జరిగిందని వేరే గత్యంతరం ఏమీ లేదని ఆయన అన్నారు.

రాష్ట్ర శాసన సభను రద్దు చేయడానికి బదులుగా మామూలు పరిస్థితులు నెలకొనే వరకు రాష్ట్ర శాసన సభను సస్పెండు చేయడం జరిగిందన్నారు.

ఇవి పరిస్థితులను ప్రతిపక్షాలు ఎక్కడ నెలకొల్పినా ఇదే విధమైన చర్య తీసుకొంటారా అని ప్రశ్నించగా ఇలాంటి పరిస్థితి ఎక్కడా నెలకొనలేదన్నారు.

ఏ పార్టీకి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి రాజస్థాన్‌లో స్థోమత లేదని గవర్నర్ ప్రభుత్వానికి నివేదించడానికి ముందుగా ప్రతిపక్షాలను ప్రభుత్వం ఏర్పాటు చేయవలసిందిగా ఆహ్వానించలేదన్న అంశాన్ని శ్రీ ...

చేయు గలం అని ఆమె అన్నారు. ప్రజాస్వామ్య విధ్వంసకమైన పరిపాలన మేము తలెకగా చూడబోము అని ఆమె అన్నారు.

జనసంఘ్

పూనా, మార్చి 13 : రాజస్థాన్‌రాష్ట్రంలో కాంగ్రెసేతర ప్రభుత్వం ఏర్పాటు కాకుండ దానికి రాష్ట్రపతి పాలన ఒక సాధనగా ఇక్కడి జనసంఘం వర్గాల వారు అభివర్ణించారు.

సుఖాడియా మంత్రివర్గం వల్ల రాష్ట్రంలో అరాచకం నెలకొంటుందని కాంగ్రెసు అధిష్ఠాన వర్గం భావించిందని అందువల్ల అధికార పార్టీకి అనువైన ఈ మార్గాన్ని అవలంబించిందని వారు వర్గాల ప్రతినిధి అన్నారు.

ఆరు నెలల కాలం కాకుండా శాసనసభను కొంత కాలం పాటు మాత్రమే సస్పెండు చేయాలని కేంద్రం నిర్ణయించిందని తెలుస్తున్నది.

గవర్నర్‌కు సుఖాడియా లేఖ

మంత్రివర్గ ఏర్పాటుపై ఆహ్వానాన్ని తిరస్కరిస్తూ

జైపూర్, మార్చి 13: దుర్జన్యకాండ హింసాకాండ జరుపగలమని కొన్ని ప్రతిపక్షాల బెదిరింపులోను, హింసాకాండ జరుగుతుండగాను మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడం తమకు అభిమతం కాదని, అందువల్లనే శాసనసభలో తమకుమెజారిటీ ఉన్నప్పటికీ మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడానికి గవర్నర్ పంపిన ఆహ్వా...

రాష్ట్రపతి ఎన్నికి : ఎం. ఎల్. ఏ. లకు అర్హత

ఇదే తప్పు : గాయత్రీదేవి విమర్శ

తాత్కాలిక స్పీకర్‌గా సేఠ్ గోవిందదాస్

రాష్ట్రపతి నియామకం

> **34 మంది పాటిల్‌లు : 8 మంది దేశ్‌ముఖ్‌లు**
>
> బొంబాయి, మార్చి 13: మహారాష్ట్ర కొత్త శాసనసభలో అయిదుగురు మంత్రులు, ఉపమంత్రులు సహా 34 మంది ఇంటిపేరు "పాటిల్". గత శాసనసభలో వారి సంఖ్య 29 మాత్రమే. శాసనసభలో దేశ్‌ముఖ్‌ల సంఖ్య ఎనిమిది.
>
> ముఖ్యమంత్రి శ్రీ వసంతరావునాయక్ మంత్రివర్గ సహచరులలో ఇద్దరుపాటిల్‌లు ఉన్నారు. సభలో మున్నురు శివాజీ పాటిల్‌లు కలరు.
>
> గత శాసనసభలో స్త్రీల సంఖ్య 16 కాగా ఈసారి 11 కి తగ్గిపోయింది.

కొత్త మంత్రివర్గం : పాటిల్ వ్యాఖ్య

బొంబాయి, మార్చి 13: కాంగ్రెస్‌కార్యవర్గ సభ్యులు శ్రీ ఎస్. కె. పాటిల్ కొత్త మంత్రివర్గంపై వ్యాఖ్యానిస్తూ ఇలా అన్నారు :

"ప్రధానమంత్రి నియమించిన కొత్త మంత్రివర్గం నాకు ఆశ్చర్యం ఏమీ కలిగించలేదు. కాంగ్రెస్‌పార్టీనాయకురాలిగాఎన్నికైనవారికి తాను ఇష్టంవచ్చినవారిని మంత్రివర్గం లోనికి తీసుకునే స్వేచ్ఛ ఉంది. కొత్త మంత్రుల సంఖ్య కొంత పెరిగింది. కాని వారి శక్తిసామర్థ్యాలు ఎలా ఉంటాయో వేచి చూడాలి.

"పార్టీని సమైక్యంగా ఉంచి ప్రతిపక్షాల సవాల్‌ను కొత్త మంత్రివర్గం ఎదుర్కొన ...

ఆంధ్ర అసెంబ్లీకి శ్రీమతి గాడ్ఫ్రే నియామకం

జావాలో అల్లర్లు జరిగే సూచనలు

త్రిపురలో కొత్త మంత్రివర్గం

అయిదుగురు సభ్యులతో ఏర్పాటు

సర్ ఫ్రాంక్ వొరెల్ మృతి

వెస్టిండీస్ ప్రముఖ క్రికెట్ ఆటగాడు

మైసూర్ మంత్రివర్గం పదవీస్వీకారం

శ్రీ కోయిరంగ్ సింగ్

మణిపూర్ కాంగ్రెస్ శాసనసభాపక్షం నాయకుడు

స్వాతంత్ర్యం పిమ్మట పైకి వచ్చిన తరానికి ప్రాతినిధ్యం

కేంద్ర మంత్రివర్గంలో తమకు స్థానం లభించటంపై డాక్టర్ కరణ్‌సింగ్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, మార్చి 13: స్వాతంత్ర్యానంతరం దేశంలో వృద్ధిలోకి వచ్చి భారత జనాభాలో ఒక ప్రధానమైన భాగానికి చెందిన భారత్ అభివృద్ధికి, శ్రేయాభ్యుదయ సాధనకు కంకణం కట్టుకొన్న కొత్తతరానికి సముచిత స్థానం కేంద్ర మంత్రివర్గంలో లభ్యం అయిందని, తమకు శ్రీమతి ఇందిరా గాంధీ మంత్రివర్గంలో మంత్రి పదవి లభించటం గురించి వ్యాఖ్యానిస్తూ యాత్రాభివృద్ధి, పౌరవిమానయాన శాఖల కొత్త కేంద్ర మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ ప్రకటించారు.

ఆకాశవాణికి ఒక సందేశం అందజేస్తూ డాక్టర్ కరణ్‌సింగ్ తమ స్వంత రాష్ట్రం జమ్మూ, కాశ్మీర్ విడిచి వెడుతున్నా, తమకు ఇవ్వబడిన శాఖ, ఆ రాష్ట్రంతో సన్నిహిత సంబంధం కొనసాగించుటకు తోడ్పడేది అని అన్నారు.

కాశ్మీర్ భారత యాత్రాస్థలాలలో శిరోరత్నం వంటిది. యాత్రాభివృద్ధికార్యక్రమంలో దీనికి ప్రధానస్థానం సహజంగా వుంటుంది.

జమ్మూలోని ఆంగ్ల దినపత్రిక 'ఎక్స్‌ప్రెస్'కు ఒక సందేశం ఇస్తూ డాక్టర్ కరణ్‌సింగ్ జమ్మూ, కాశ్మీర్ భవిష్యత్తుతో సన్నిహిత సంబంధం ఉండే శాఖలో అప్రమత్తంగా నేను వ్యవహరించవలసి వున్నది. అయినా దేశంలోని ఇతర ప్రాంతాల సోదరులకు కూడ సహాయపడే ప్రగాఢ భక్తితో నేను సేవ చేయాలని ఆశిస్తున్నాను" అన్నారు.

డాక్టర్ కరణ్‌సింగ్ తమ కాశ్మీర్ గవర్నరు పదవికి రాజీనామా చేశారు.

కేంద్ర మంత్రుల వయో విశేషాలు

న్యూఢిల్లీ, మార్చి 13: కేంద్రమంత్రివర్గంలోని క్యాబినెట్ మంత్రుల సగటు వయస్సు 55.7 సంవత్సరాలు. అందరిలోను పెద్దవారు శ్రీ మొరార్జీదేశాయ్. ఆయన వయస్సు 71 సంవత్సరాలు. అందరిలోను చిన్నవాడు. డాక్టర్ కరణ్‌సింగ్. ఆయన వయస్సు 36 సంవత్సరాలు.

వయోవివరాలు : శ్రీమతి ఇందిరాగాంధీ (49), శ్రీ దినేష్‌సింగ్ (40), డాక్టర్ రామ్‌సుభగ్‌సింగ్ (49) డాక్టర్ ఎం. చెన్నారెడ్డి (49)

సర్దార్ స్వర్ణసింగ్ (59) వి. గోవింద మీనన్ (59), డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు (59) కె. కె. షా. (59), వై. బి. చవాన్ (54) అశోక్‌మెహతా (56) సి. ఎం. పూనాచా (60), జైసుక్‌లాలుహాథీ (58), 60 సంవత్సరాల పైబడినవారు జగ్జీవన్‌రాం (60), ఎం. సి. చాగ్లా (66), సత్యనారాయణసిన్హా (67) ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ (62) డాక్టర్ త్రిగుణసేన్ (62)

సహాయమంత్రుల సగటు వయస్సు 48.3 సంవత్సరాలు. అందరిలోను పెద్ద డాక్టర్ కె. యల్. రావు (65) అందరిలోను చిన్న శ్రీ కె. సి. పంత్ (36)

మంత్రివర్గంలోఉత్తరప్రదేశ్ ప్రాముఖ్యం తగ్గింది. ప్రధానిని మినహాయిస్తే మంత్రివర్గంలో ఒకమంత్రి, ఒక సహాయ మంత్రి ఉత్తరప్రదేశ్‌కు చెందినవారు ఉన్నారు.

అధికారులతో మొరార్జీ చర్చ

మంత్రివర్గం తొలి సమావేశం

శ్రీ జగ్జీవన్‌రామ్

విల్సన్ అభినందనలు

శ్రీ ఆర్. జగన్నాథరావు

కొత్త కేంద్ర మంత్రివర్గం

కామరాజ్ సంతృప్తి

86 వ శ్రీరామ మహా క్రతువు

అహల్యాస్థలి, ఆహ్వాన పత్రిక

శ్రీ సీతాసమేత ... "సీతాఫలి" ... 30 మంది ఋత్విక్కులతో శ్రీరామ మహాక్రతువు ... జరుపబడి ...-3-67 తేదీని 85వ శ్రీరామ మహాక్రతువు ... పిమ్మట భక్తజన ... ప్రథమ పరిణామాలను శ్రీ అహల్యాదేవి యొక్క శాపమును విమోచన మొనర్చిన "అహల్యాస్థానము"న 86 వ శ్రీరామ మహా క్రతువు ప్రారంభమైనది. క్రతుస్తంభ నిర్మాణము జరుగుచున్నది. 25-3-67 తేదిని యజ్ఞ క్రతుస్తంభ ప్రతిష్ఠ జరుగును. ... శ్రీరామకోటి ... శక్తులను ఇచ్చుటకే వేడుకొనవలసినది. త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ శ్రీరామ మహా క్రతువు, అహల్యాస్థాన్, కంటౌలు. (Kantoul Post) ... జిల్లా, బీహారు.

హాండ్‌లూమ్ హౌస్

దశమ వార్షికోత్సవము

1967 మార్చి 9 వ తేదీనుండి 15 వ తేదీ వరకు జరుపబడుచున్నది

10%

ఈ సందర్భములో వారి నూలువస్త్రాలమీద ప్రత్యేక రిబేటు యివ్వ బడును

హాండ్‌లూమ్ హౌస్, 9 రతన్ బజారు, మద్రాస్-3.

రక్తాన్ని శుభ్రంచేసే గొప్ప ఔషధం



SAFI

సఫీ మీ వర్చస్సును వృద్ధి పరిచి, మిమ్ము హుషారుగా, ఆరోగ్యంగా వుంచును.

ప్రతి దినము ఉదయం మొదట ఒక స్పూన్ సఫీ త్రాగండి. ... మీ వర్చస్సు వృద్ధి చేసి, మిమ్ము హుషారుగా ... చేస్తుంది

Hamdard ఢిల్లీ * కాన్పూరు * పాట్నా

ఎక్కడ లైఫ్‌బాయ్ వున్నదో అక్కడ ఆరోగ్యము వున్నది

లైఫ్‌బాయ్‌తో స్నానము మీకు అత్యంత ఆరోగ్యమైన హాయి గొలుపుతుంది. లైఫ్‌బాయ్‌తో శుభ్రమైన నురుగు ... సమృద్ధిగా వచ్చి ...

లైఫ్‌బాయ్ మురికిలోగల క్రిములను కడిగి వేస్తుంది

హిందుస్తాన్ లీవర్ ఉత్పత్తి

గంటల పంచాంగం

పరాభవనామ సం. ఫాల్గుణ బ. చవితి

1967వ సం. మార్చి 15 బుధవారం బుధ. చవితి సా 8.26, అశ్వి: ప. 9.5, వర్జ్యం: 6.21 వరకు. పా. 7.51 ము .38 వరకు.

1967 సం. మార్చి 16 గురువారం గురు. పంచమి: రా. 10-43, భరణి ప. 11-59 వర్జ్యం: రా. 1-16 ము. -2 వరకు,

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మ పథములకెల్లన్ (మహాభారతము)

శ్రీ పరాభవనామ సం. ఫాల్గుణ బ. చవితి బుధవారం

కేంద్ర మంత్రివర్గం

కేంద్రంలో మంత్రి వర్గం ఏర్పడింది. ఈ మంత్రివర్గంలో కేబినెట్ మంత్రులు, సహాయ మంత్రులు కలసి మొత్తం 33 మంది దాకా మంత్రులు ఉన్నారు. ...

కాంగ్రెసును కాంగ్రెసుపార్టీ ప్రభుత్వాన్ని గురించి బహువిధమైన విమర్శలు ఉన్నాయి ఈ విమర్శలు అన్నీ న్యాయమైనవి కాకపోవచ్చు. కాని మొత్తం విమర్శను కొట్టిపారవేయ లేము ఆ విషయం కాంగ్రెసు వారికీ, కాంగ్రెసు నాయకులకు తెలుసు అందుచేతనే ఇప్పుడు ఏర్పడిన ఈ కేంద్ర మండలి పూర్వం కాంగ్రెసు ప్రభుత్వాలు చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ, ఇక ముందు దేశంయొక్క ప్రజల యొక్క మెరుగైన శ్రేయస్సుకు సముచితమైన విధానాలను ఆచరణ యోగ్యమైన విధానాలను నిర్ణయించుకొని అనుసరించవలసి ఉంటుంది అనగా ఇప్పుడు ఇంత వరకు అనుసరిస్తూ వచ్చిన విధానాలను చాలావరకు మార్చుకోవలసి ఉంటుంది

ఇట్లా ముఖ్యంగా మారవలసిన విధానాలలో ప్రణాళికలకు సంబంధించిన విదేశాంగ నీతికి సంబంధించిన విధానాలు కూడా ఉన్నాయి దేశంయొక్క అంతరంగిక విధానాలకు చిహ్నం ప్రణాళిక. ప్రణాళికా పద్ధతిని సాధించబడిన అభివృద్ధి అస్తవ్యస్తంగా ఉంది. అదే పద్ధతిని ...

నాలుగవ జనరల్ ఎన్నికలు కొన్ని స్పష్టమైన పోకడలు

భారతదేశం స్వాతంత్ర్యం సాధించిన తర్వాత జరిగిన నాలుగవ జనరల్ ఎన్నికలు చాలా విస్మయమైన ఫలితాలను వెల్లడించినట్లు దేశ, విదేశ రాజకీయ పండితులు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రతిపక్షాలకు సహితం ఈ ఫలితాలు అనూహితమనే చెప్పుటకు వారి నాయకుల అభిప్రాయాలు విదితం చేస్తున్నాయి. స్వాతంత్ర్యం తర్వాత వరుసగా మూడుసార్లు ఎన్నికలలో నెగ్గి, అజేయమైన దేశవ్యాపిత ప్రజాస్వామ్య శక్తిగా బుజువు చేసుకున్న కాంగ్రెసుపార్టీ అగ్రనాయకులకు ఈ ఫలితాలు తారుమారు చేసినట్లు ఉన్నాయి. ఫలితాలకు వారు ఈ పరిణామంపైన సమీక్షించి— దీనికి మూల కారణం ఏమయి ఉంటుందో మదింపు ప్రయత్నిస్తున్నట్లున్నారు.

"భారతదేశంలో ప్రజాస్వామ్యం ఇంకెంతో కాలం నిలబడలేదు. చిన్నాభిన్నమైన చిల్లర పార్టీలు రాష్ట్రాలలో తలయెత్తి కేంద్రం బలహీనపడి పోయినప్పుడు మిగిలేదేమిటి?"

"దేశంలో మితవాద అభివృద్ధి నిరోధక తత్వం విజృంభిస్తోంది."

"ఎన్నికల అపజయాన్నుండి బయట పడను కాంగ్రెసు అభివృద్ధినిరోధకులతో కలసి దివాలాకోరు రాజకీయ పంథాకు దిగజారింది. ప్రజలు వోటులతోకాకుండా తిరుగుబాటుతో సమాధానమిస్తారు ?"

"కాంగ్రెసు ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పంథాలే ఈ ఫలితాలకు కారణం".

"కాంగ్రెసుపార్టీ ప్రజలపార్టీగా పనిచేయుటంలో విఫలమైంది కాబట్టే ఈ ఫలితాలు కలిగాయి" అని దేశంలో విమర్శిస్తే "నెహ్రూ నిర్యాణం తర్వాత కాంగ్రెసులో అంతర్గతం ...

ఈ ఎన్నికలు బుజువుచేస్తున్నాయి. నాయకత్వం శక్తివంతమైనవారి చేతులలో ఉంటే తప్ప కాంగ్రెసు ఇక లాభంలేదని తేలిపోయింది"

పైన కనబరచిన అభిప్రాయాలు దేశ విదేశాలలో వినిపించినవి. కాని నేటి ఈ ఎన్నికల ఫలితములు ఇట్లా ఉండవచ్చునని అంచనా వెయ్యలేకపోవడం, ఫలితాల తర్వాత కారణాలకు అప్పుడు కొసరులోనే ఒకవిధంగా నాయకత్వ బలహీనత బయటపడుతుంది. వయోజన వోటింగు, బహుళ పక్షపు ప్రజాస్వామ్యం అమలులోనికివచ్చి ఇరువదేండ్లయింది. వరుసగా 1952 నుండి దేశంలో జరిగిన మూడు ఎన్నికలు ఇదేకాలంలో తలఎత్తినరాజకీయ సాంఘిక, ఆర్థికసమస్యలూ— వోటర్లపై వాటి ప్రభావం, 1957 తర్వాత దాదాపు కోటిమంది కొత్త వోటర్లు రంగంపైకి వచ్చారు. వీరికి స్వాతంత్ర్యపోరాటం అనుభవంలేదు. నిజానికి ఇక ఒకటి రెండు ఎన్నికలను, స్వాతంత్ర్య పోరాటంలో పిల్లొన్న మనిషి భారతదేశంలో కనుపించడు. స్వాతంత్ర్యం తర్వాత జరుగుతున్న సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరిణామ ప్రభావంలో పడిపోయిన ప్రజలు మిగులుతారు. ప్రణాళిక వ్యవస్థ వాటి క్రమంలో ఏర్పడిన బంద్‌లు, హర్తాళ్‌లు జరిగాయి. ప్రభుత్వ ఉద్యోగుల సమ్మెలు జరిగాయి. హిందీ వ్యతిరేక ఉద్యమం మద్రాసు రాష్ట్రంలోనూ, గోసంరక్షణ ఉద్యమం ఢిల్లీ ఉత్తర భారతదేశం లోనూ, దేశమంతా ఏకోపక సమస్యపై విద్యార్థి ఆందోళనలకు ప్రతిపక్షాలు నాయకత్వం వహించాయి. కొన్ని ప్రాంతాలలో ఈ ఆందోళనలు తీవ్రమైన వీధి పోరాటాలకు దారితీసి, అనూహిత హింసా చర్యలు విలయతాండవం చేశాయి. సమాజంలో ప్రముఖమైన కీలకమైన ఒక భాగం ప్రజలు ఇంత తీవ్రమైన అసంతృప్తి, ఆందోళనలో ఉన్నప్పుడు కాంగ్రెసుపార్టీ, పార్టీగా ఏమిచేసినట్లు? ఇటువంటి సమస్యలున్నాయని, పీటిపైన ప్రజలలో అసంతృప్తిని విస్మరించరాదని, ఈ అసంతృప్తిని ప్రతిపక్షాలు వినియోగించుకుని కాంగ్రెసుకు వ్యతిరేకంగా మరలించను ప్రయత్నిస్తున్నారని కాంగ్రెసుపార్టీ గ్రహించలేక పోవడం రాజకీయ దురదృష్టం. వివిధ సమస్యలపై వీధులకు ఉరికిన ప్రజలను పోరీసులు అదుపులో పెట్టడం మినహా ఆ సమస్యల స్వరూపం, పరిణామం, వాటికి కారణాలను ప్రజలు అర్థం చేసుకునేటట్లు చెయ్యను కాంగ్రెస్ ఒక పార్టీగా ప్రజల ముందుకు వెళ్ళలేదు. ఫలితంగా ఆందోళనలు జరుగుచాయా అవి ప్రతిపక్షాల ప్రయత్నాలవలన, నిజానికి చాలా వరకు అసంతృప్తి కాంగ్రెసు వ్యతిరేకమవుతుంది. ఆ విధంగా ఈ పరిణామం రెండు వైపులనుండి ప్రతిపక్షాలకే లాభమయింది.

వయోజన వోటింగ్, బహుళపక్ష ప్రవేశం ఉన్న ప్రజాస్వామ్య ఎన్నికలలో ఏర్పడే ప్రభుత్వ వ్యవస్థలో వోటర్లు ప్రాథమిక శక్తి అవుతారు. నేటి సమాజిక వ్యవస్థ ముఖ్యంగా ...

టి. సి. కొండయ్య

అనేక చిక్కులు, సమస్యలు—అవి దేశంపై ప్రసరించిన ప్రభావాలు అంచనావేసినారా ? నిజానికి వరుసగా జరిగిన ఎన్నికల ఫలితాలు చేసిన హెచ్చరికలు గమనించినట్లు లేదు. 1952 నుండి కాంగ్రెసు బలం క్రమేపీ క్షీణిస్తూ ...

పక్షాలు పరిస్థితిని చక్కగా వినియోగించుకున్నాయి. కాని నేటి కాంగ్రెసు పతనంతో ప్రజలు అటు వెరవేరగలవా ? దీనివలన కలిగే ప్రయోజనమేమిటి ? అనే విషయాలు పరిశీలిస్తే, భారతదేశం ఒక అయోమయమైన, ప్రమాదకరమైన భవిష్యత్తువైపుకు పయనిస్తుందనే అనుమానం ఎవరికైనా కలుగుతుంది.

కాంగ్రెసుకన్నా మెరుగైన ప్రజాస్వామ్య పార్టీ దేశీయ, విదేశీయ, ఆర్థిక కార్యక్రమం కలిగిన పార్టీ, దాని స్థానంలో దేశవ్యాపితంగా అధికారమునకు రాగలిగినది ప్రస్తుతానికి మరొకటి లేదనేది వివాదరహితమైన విషయం. కాని నేడు జరిగినదేమిటి ? మద్రాసులో డి.ఎం.కె., కేరళలో అతివాద కమ్యూనిస్టు, బెంగాలులో అతివాద కమ్యూనిస్టు కలగాపులగం, ఒరిస్సాలో స్వతంత్రా జనకాంగ్రెస్, ఢిల్లీలో జనసంఘం, బీహార్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, పంజాబులలో ఇండిపెండెంట్ల సహాయంతో కాంగ్రెసు ప్రభుత్వాలు, ఈ క్రమంలో కేంద్రంలో కాంగ్రెసుకు అతి తక్కువ సంఖ్యాబలం. ఇది నేటి రాజకీయ చిత్రణ, కమ్యూనిస్టులతో కలిస్తే తప్ప ప్రభుత్వమునకు రాలేనిరాష్ట్రాలలోవారితో కలసి మిశ్రమ ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయి. రాజకీయపాలసీలలోనూ ఆదర్శాలలోనూ కమ్యూనిస్టు పార్టీ కితరప్రతిపక్షాలకు అవినాభావ సంబంధం లేదనేది స్పష్టం. కావున ఏ సమస్యపై పరీక్ష వచ్చినా, ఈ ప్రభుత్వాలు పడిపోక తప్పదు. అంటే ఈ రాష్ట్రాలలో తిరిగి ఎన్నికలు తప్పవు. అట్లాకాక మద్రాసు, కేరళ, వగైరా ఏకపక్ష బలం ఉన్న రాష్ట్రాలలో అధికారములో ఉన్న పార్టీలకూ, కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి పరిపాలనా సమయంలో సంఘర్షణ అనివార్యమవుతుంది. ఈ విధంగా భారతదేశ రాజకీయ, రాజ్యాంగ వ్యవస్థ చాలా తీవ్రమైన సంక్షోభంలో పడనుంది. దేశములో నేడు జరిగిన ఎన్నికలలో ప్రతిపక్షాల విజయం స్పష్టమైన పాలసీలపై లభించిందేమీకాదు. ఇదో నెగెటివ్ వోటు. కాంగ్రెసుపై మనస్సు విసిగించే ప్రతిపక్షాలకు వోటు. ఏవగింపుకలిగి నెగెటివ్‌గా వోటుచేసిన ప్రజలకు ఆశాభంగం తప్పదు. అప్పుడీ ప్రజలు తిరిగి ఎవరివైపు మరలుతారు ? ఈ ఖాళీని ఎవరు నింపుతారు ? అనేది నేటి ప్రశ్న. పరిస్థితులు అన్నీ సమీక్షించినప్పుడు కాంగ్రెసు నేటి దుస్థితినుండి బయటపడి పునర్నిర్మాణం చేసుకొని ప్రజాసాధనంగారూపొందకుంటేనా ఈ ఖాళీలో ప్రవేశించడం కష్టం కావచ్చు. అప్పుడిక నేటికన్నా అధ్వాన్న పరిస్థితికి భారత రాజకీయ దృశ్యం దారితీసి, రాష్ట్రాల మధ్య, కేంద్రముతో విభిన్న సంఘర్షణ, అస్థిర ప్రభుత్వాలు, మిడ్‌టరమ్ ఎలక్షన్ల వగైరాలలో పరిస్థితులు కల్లోలమయి ప్రజాస్వామ్య వ్యవస్థకే ప్రమాదం సంభవించి ఏదో రకమైన నియంతృత్వానికి దారితీయవచ్చు. నేటి ఎన్నికలు, దాని ఫలితాలు వెల్లడించే రహస్యం ఇల్లా పరిణమించకుండా ఉండాలంటే, దని ప్రాథమిక, ప్రధాన బాధ్యత ప్రజాస్వామ్యపార్టీ అయిన కాంగ్రెసు పైన ఆధారపడి ఉన్నదని కాంగ్రెసుఒక్కటే ఈ పరిస్థితినుండి దేశాన్ని బయటవెయ్యటమో, లేక ... ?

ఊ థాంట్ ఆసియా పర్యటన

కొత్త మంత్రులు

డా. కె. ఆర్. వి. రావు

న్యూఢిల్లీ, మార్చి 13—డాక్టర్ విజయేంద్ర కస్తూరి రంగ వరదరాజరావు, ఇది డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు పూర్తి పేరు. వీరు మొన్నటివరకు ప్రణాళికా సంఘంలో, వ్యవసాయం, విద్య విభాగాలకు బాధ్యత వహించిన సభ్యులు. లోక్ సభకు ఎన్నిక అగుటకు వీరు ప్రణాళికా సంఘ సభ్యత్వమునకు రాజీనామా చేశారు.

జననం, 1908, జులై 8వ తేదీ కళాశాలా విద్యాభ్యాసం బొంబాయి విల్సన్ కాలేజీలోను, ఆ తరువాత కేంబ్రిడ్జిలోని గాన్‌విల్ అండ్ కయస్ కాలేజీలోను జరిగింది.

1963 లో ప్రణాళికా సంఘ సభ్యులగుటకు ముందు వీరు వివిధ రంగాలలో ఉన్నత పదవులను అలంకరించారు. 1944—46 లో భారత ప్రభుత్వ ఆహార శాఖలో గణాంక విషయాల డైరెక్టరుగాను, ఆ తరువాత ప్రణాళికా సలహాదారునిగాను పని చేశారు. 47—50 మధ్యకాలంలో సమితి ఆర్థికాభివృద్ధి ఉపసంఘం అధ్యక్షులుగా వున్నారు.

1942 నుంచి 57 వరకు ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్ తొలి డైరెక్టరుగా పనిచేశారు. ఆ సంస్థను నెలకొల్పింది కూడ వీరే. ఢిల్లీ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్ష పదవి కూడ వీరు నిర్వహించారు. వీరు బహు గ్రంథకర్త. ఈ గ్రంథాలలో "భారత దేశంలో ఆదాయం పన్ను" "భారత జాతీయ, సంగ్రామం" "భారతీయ ఆర్థిక వ్యవస్థ, యుద్ధానంతరం రూపాయి విలువ" అనేవి పేర్కొనదగిన [illegible] గ్రంథాలు

శ్రీ కె. కె. షా

వీరి పూర్తి పేరు కొడర్‌దాస్ కాళిదాస్ షా, వీరి వయస్సు 59 సంవత్సరాలు. ... క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నందుకు వీరిని అరెస్టుచేసి నిర్బంధంలోవుంచారు. అనంతరం న్యాయవాద వృత్తి అవలంబించారు. ... హత్య కేసులో వీరు వృద్ధిపొంది తరువాత న్యాయవాదిగాపనిచేశారు. చాలకాలం బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శిగాను, ఉపాధ్యక్షులుగాను, ఆ తర్వాత 1957—60 మధ్య బి. పి. సి. సి. అధ్యక్షులుగాను వున్నారు. 1962—63 లో ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి పదవి నిర్వహించారు.

శ్రీ షా 1960 లో రాజ్యసభకు ఎన్నికయ్యారు. తిరిగి 1966 లో కూడా రాజ్యసభ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు 1965 లో జపురి పరిశ్రమ పరిశీలక సంఘం అధ్యక్షులుగా పని చేశారు. 1962 లగాయతు కేంద్ర పార్లమెంటరీ బోర్డుతో సన్నిహిత సంబంధం కలిగి వున్నారు.

శ్రీ త్రిగుణ సేన్

విద్యామంత్రి శ్రీ త్రిగుణసేన్ సుప్రసిద్ధ విద్యావేత్త. రాజ్యసభ సభ్యుడు. ఆయన జాదవ్ పూర్ విశ్వవిద్యాలయంలో మాజీ వైస్‌ఛాన్సలర్. విద్యా సంఘం సభ్యుడు. ప్రస్తుతం బనారస్ విశ్వవిద్యాలయం వైస్—ఛాన్సలర్.

డా॥ ఎం. చెన్నారెడ్డి

హైదరాబాద్ జిల్లా ధరూర్, సిరిపురం గ్రామంలో 1919 జనవరిలో డాక్టర్ ఎం. చెన్నారెడ్డి జన్మించారు. విద్యార్థి దశలో చురుకుగా ఉన్నారు. అనేకమైన స్కాలర్ షిప్‌లు, బహుమతులు పొందారు. 1941 లో ఎం. బి. బి. ఎస్. డిగ్రీ పుచ్చుకున్నారు.

ఆయనను రాజ్యాంగ పరిషత్‌కు నామినేట్ చేయడం జరిగింది. ఆయన శక్తిసామర్థ్యాలు గుర్తించి కాంగ్రెసు పార్లమెంటరీ సెక్రటరీగా నియమించడం జరిగింది. పిమ్మట హైదరాబాద్ రాష్ట్రంలో రామకృష్ణారావు మంత్రివర్గంలో ఆయన వ్యవసాయ మంత్రిగా ఉన్నారు. ఆఖరుకు 1952 నుంచి 1956 వరకు ఆ పదవిలో ఉన్నారు.

1956 లో ఆంధ్రప్రదేశ్ ఏర్పాటయిన అనంతరం కాంగ్రెసును విడనాడి ప్రతిపక్షాలలో చేరి నేమపరిస్థ పార్టీకి ఉపనాయకులయినారు. తరువాత కాంగ్రెసులో తిరిగి చేరారు. 1962 ఎన్నికలలో ఆయన కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేసి హైదరాబాద్ జిల్లాలోని తాండూరు నియోజకవర్గం నుంచి శాసనసభకు ఎన్నికైనారు.

1962 నుంచి సంజీవరెడ్డి మంత్రివర్గంలో ఆయన ప్రణాళికా శాఖను నిర్వహించారు.

1966 ఫిబ్రవరిలో శ్రీ బ్రహ్మానందరెడ్డి నాయకత్వంలో ఏర్పడిన మంత్రివర్గంలో డాక్టర్ చెన్నారెడ్డి అదే శాఖను నిర్వహించారు. శాఖను తిరిగి కేటాయించినప్పుడు డాక్టర్ చెన్నారెడ్డికి ఆర్థిక, మధ్య తరహా, లఘు పరిశ్రమలను కూడా కేటాయించారు.

శ్రీమతి ఫుల్‌రేణుగుహ

శ్రీ కె. వి. రఘునాథరెడ్డి

పారిశ్రామిక అభివృద్ధిశాఖామంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి రాజ్యసభ సభ్యులు. న్యాయవాది

డాక్టర్ ఎస్. చంద్రశేఖర్

ఆరోగ్య కుటుంబనియంత్రణ శాఖామంత్రి డాక్టర్ ఎస్. చంద్రశేఖర్ కుటుంబనియంత్రణ విషయాల నిపుణుడు. ఆయన లోగడ పెన్సిల్వేనియా, పిట్స్‌బర్గ్, మిస్సోరి, కాలిఫోర్నియా మున్నగు అమెరికన్ విశ్వవిద్యాలయాలలో ప్రొఫెసర్‌గా పని చేశారు. ఆయన ఆసియా భారత్‌లలో జనాభా పై పెక్కు గ్రంథాలు వ్రాశారు.

శ్రీ కిరణ్ సింగ్

పౌరవిమానయాన శాఖ, యాత్రికుల శాఖ మంత్రి శ్రీ కరణ్‌సింగ్ జమ్మూ కాశ్మీర్ గవర్నర్. ఆయన జమ్మూ కాశ్మీర్, బనారస్ హిందూ విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ పనిచేశారు.

** దినఫలం **

సాధారణ వ్యవహారాలకు మార్చి 15 బుధవారం— రాత్రి 8—26 గంటలవరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది ఉదయం 9—5 గంటలవారకు నక్షత్రం మంచిది. తరువాత మంచిదికాదు. 16 గురువారం— తిథి మంచిది. నక్షత్రం మంచిదికాదు. ప్రయాణాలకు : మార్చి 15 బుధవారం— రాత్రి 8—26 గంటలవరకు మంచిదికాదు. తరువాత మంచిది. ఉదయం 9—5 గంటల వరకు నక్షత్రం మంచిది మృత్యుయోగం మంచిదికాదు) తరువాత మంచిదికాదు (కాలయోగం మంచిదికాదు 16 గురువారం— తిథి మంచిది. నక్షత్రం మంచిదికాదు. మధ్యాహ్నం 11—59 గంటలవరకు సిద్ధయోగం మంచిది తరువాత అంబయోగం మంచిదికాదు) (వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను)

జన్మదిన ఫలం : మార్చి 15—వృత్తి వ్యాపారాల్లో ఆదాయం బాగానే ఉంటుంది కాని తరుచుగా మీరు అనుకోనిది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును. ఆర్థిక వ్యవహారాల్లో మోసగాళ్లు లొంగిపోవలసిన ముప్పు ... కలుగుతుంది. దూర ప్రయాణాలుచేసి కార్యసాధన చేయగలరు. ఉద్యోగంలో మీకు ముమ్మందు ఉపయోగించ ... తుంది. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. ఉద్యోగంలో చికాకులకు గురికాగలరు. మృగశిరా నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మిథునం

ఈ దినం మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి వృత్తిలో ప్రాతనాపాశాలు లభిస్తాయి. సమయానికి ఏదో ఒక విధంగా డబ్బు చేతికి వస్తుంది మిత్రులకు సహాయం చేస్తారు పునర్వసు నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కర్కాటకం

కొంచెం శ్రమ కలిగినా, అన్ని వ్యవహారాల్లోను అనుకూలత లభిస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. దైవ కార్యాలు నెరవేరతాయి పుష్యమీ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

సింహం

వ్యాపారంలో మీ ఆలోచనలకు తగిన ... ఉంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. స్వాతి నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

వృశ్చికం

వ్యాపారంలో కొత్త వారి పోటీని ఎదుర్కోవలసి వస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల సంచలనం పెరుగుతుంది. ఆడంబరంకోసం వ్యయం చేస్తారు. పోటీ వారిలో మాట పటింపులు తగవు. జ్యేష్ఠ నక్షత్ర జాతకులు జాగ్రత్తగావ్యవహరించడం అవసరం.

ధనుస్సు

అన్ని వ్యవహారాల్లోను అనుకూల పరిస్థితులు ఏర్పడతాయి. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభించగలవు. పూర్వాషాఢ నక్షత్ర జాతకులకు మాత్రం అనుకూలంగా ఉండదు.

మకరం

కొన్ని వ్యవహారాల్లో మీ మంచితనమే మీకు ఇబ్బందిని కలిగిస్తుంది. వృత్తిలో ప్రయోజనం లేని శ్రమకు గురికాగలరు. పోటీవారిలో గౌరవం లభిస్తుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. ధనిష్ఠ నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కుంభం

మీనం

— మహేష్

15-3 1967 బుధవారం

(శా. స. 1888 ఫాల్గుణం 24

మేషం

వృషభం

తుల

కన్య

✶ మార్కెట్ ధరలు ✶

హైదరాబాదు మార్కెట్

హైదరాబాద్, మార్చి 14: శ్రీ. జయ ప్రకాశరాం అండ్ కంపెనీ ఉస్మాన్‌గంజ్ హైదరాబాద్.

1.	తెల్ల జొన్నలు	
2.	పచ్చ జొన్నలు	
3.	పచ్చ జొన్నలు	
4.	పెసలు	158—160
5.	కందులు	108—110
6.	ఎర్రకందులు (పచ్చవి)	90—96
7.	పెసలు	124—125
8.	మినుములు	148—152
9.	లంకలు	
10.	శనగలు	140—142
11.	ఉలవలు	60—62
12.	బెల్లము	100—115
13.	మిర్చి	345—360
14.	చింతపండు	190—265
15.	ఉల్లిగడ్డ	26—29
16.	గోధుమలు	140—155
17.	ఎర్ర గోధుమలు	115—120
18.	మక్క గోధుమలు	
19.	కుసుములు	102—109
20.	నువ్వులు	220—250
21.	ఇలాచి పలుకు చిన్నది.	160—180
22.	ఇలాచిపలుకు పెద్దది	250—255
23.	ఆముదాలు	145—148
24.	ప్రత్తి గింజలు	80—88
25.	మంచినూనె	45.25
26.	పెద్ద కందిపప్పు	134—138
27.	చిన్న కంది పప్పు	122—125
28.	మినప్పప్పు	196—198
29.	పెసరపప్పు	168—170
30.	శనగపప్పు	
31.	సిరిశనగపప్పు	115—118
32.	లంకపప్పు	
33.	ధనియాలు	200—210
34.	ఇలాచికాయ	130—135

బెల్లం

హిందూపురం	మొదటిరకం	120.00
	మూడవరకం	105.00
చిత్తూరు	మొదటిరకం	91.50
	మూడవరకం	85.00

జీడిపప్పు

వేటపాలెం	ఆమెరికన్‌రకం	1059.00
	ఇండియన్	990.90
	బద్దలు	822.72
	ముక్కలు	627.27

మిర్చి

గుంటూరు జి. 2. ఒకటవరకం		—
	జి. 2. 2వ రకం	—
	జి. 3 రకం	—

నెయ్యి

ఒంగోలులో		—
	పల్నాడు	దేశవాళ
గుంటూరులో	—	—

కొబ్బరికాయలు

(వెయ్యింటికి ధరలు)	కొత్తవి	పాతవి:
విజయవాడ	450.00	
రాజమండ్రి	—	—
పాలకొల్లు	365.00	410.00

పసుపు

దుగ్గిరాలలో	కొమ్ములు	—
	కాపుపాడు	—
	దుంపలు	—
కడపలో	కొమ్ములు	—
	దుంపలు	—

చింతపండు

చిత్తూరులో	190.00
హిందూపురం: 1వ రకం	300.00
2వ రకం	280.00
మదనపల్లి:	—

జనపనార

విజయనగరం	మొదటిరకం	—
	రెండవరకం	—
	మూడవరకం	—
ఆముదాలవలసలో	మొదటిరకం	—
	రెండవరకం	—
	మూడవరకం	—

హైదరాబాదు వెండి మార్కెట్

హైదరాబాద్, మార్చి 14: సముద్రాల రఘుపతులుగారి చంద్రయ్య, వెండి బంగారం, వరుకులు, సిద్దిఅంబర్ బజార్, హైదరాబాద్, ఫోన్ నెంబరు 43080.

1. వెండి 1 కిలోగ్రాము రు. 360—00
2. వెండి 10 గ్రాములు రు. 3—65

మద్రాసు మార్కెట్ వెండి ధరలు

మద్రాసు, మార్చి 14:

వెండి కిలోగ్రాం	రు. 365—00
వెండి చిల్లరధర 10 గ్రాములు	రు. 3—70

బంగారం (14 కారెట్లు)

1 గ్రాము	రు. 8.50

నగలబంగారం (22కారెట్లు)

1 గ్రాము	రు. 15.50

వేరుశనగనూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా 170కిలోగ్రాములు రేట్ రు. 440—00

వేరుశనగ కాయలు

80 కిలోగ్రాములు 170—00

ఆముదం

100 కిలోగ్రాములు

తిరుపత్తూరు రు. 350—00

కొబ్బరినూనె

క్రౌన్	రు. 78—50
ఆరోక్	రు. 77—50
రాజా	రు. 77—50

వేరుశనగ పిండి

72 కిలో బస్తా రు. 49—00

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, మార్చి 14: విజయవాడ రీజనల్ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టరు నేడు ఉత్పత్తి దారుల నుండి కొనుగోలు చేసిన 13—3—67నాటి టోకుధరలు(ఒకక్వింటాల్ 100 కిలోగ్రాములు లేక 220పౌనులు).

ధాన్యం

	75 కి.	100 కి.
నంబర్లు:		
విజయవాడ	రు. 37.13	49.50
కాకినాడ	37.13	49.50
చిత్తూరు	—	—
అక్కుళ్లు:		
విజయవాడ	31.13	41.50
తాడేపల్లిగూడెం	—	—
కాకినాడ	31.13	41.50
ఆముదాలవలస	—	—
సన్నకృష్ణ కాటుకలు:		
తాడేపల్లిగూడెం	—	—
సన్నాలు:		
ఆముదాలవలస	—	—
మొలకొలుకులు:		
నెల్లూరు	—	—

మిల్లు బియ్యం

	100 కి.
నంబర్లు:	
విజయవాడ	78.02
కాకినాడ	78.02
అక్కుళ్లు:	
విజయవాడ	65.82
తాడేపల్లిగూడెం	—
కాకినాడ	65.82
ఆముదాలవలస	—
సన్న కృష్ణ కాటుకలు:	
తాడేపల్లిగూడెం	—
నంబర్లు: చిత్తూరు	—
సన్నాలు: ఆముదాలవలస	—
మొలకొలుకులు (నెల్లూరు)	78.02

వేరుశనగ

కాయలు (విజయవాడ)	147.82
నంద్యాల	—
ఆదోని	168.75
విజయనగరం	—
పప్పు (విజయవాడ)	218.75
నంద్యాల	—
ఆదోని	215.00
విజయనగరం	—
నూనె (విజయవాడ)	449.60
నంద్యాల	—
ఆదోని	440.00
విజయనగరం	—

అపరాలు

కందులు (విజయవాడ)	94.00
గుంటూరు	—
ఆముదాలవలస	—
మినుములు (విజయవాడ)	140.00
గుంటూరు	—
ఆముదాలవలస	—
పెసలు (విజయవాడ)	118.00
గుంటూరు	120.00
ఆముదాలవలస	—
విశాఖపట్నం	—
శనగలు (విజయవాడ)	145.00

జొన్నలు

హిందూపురం	తెల్లవి:	61.21
ఎచ్చెర్ల	పచ్చవి:	—

మూలల్వారు చుక్కమ్మ కాలధర్మం

ఏలూరు, మార్చి 11—సుప్రసిద్ధ దేశసేవకురాలు కే. శీ. డాక్టర్ మూలల్వారి రంగయ్యగారి భార్య, శ్రీమతి మూలల్వారు చుక్కమ్మగారు తన 68వ ఏట ఉదయం 6 గంటలకు స్వగృహంలో స్వర్గస్తురాలైనారు. శ్రీమతి చుక్కమ్మగారు 1942లో నాల్గు మాసముల బాలుని వదలి జాతీయోద్యమములో పాల్గొని, మొత్తం 4 సంవత్సరములు కారాగృహ శిక్ష ననుభవించారు. 1917 లో వితంతూ వివాహము చేసికొని సంఘ సంస్కరణకు దారి తీసిన వ్యక్తి. 4 సం.లు జిల్లా బోర్డు సభ్యురాలుగా పని చేశారు. మహిళా సంఘ అధ్యక్షురాలిగా మహిళలకు విద్యాలయము, వృత్తి విద్యాలయము నిర్వహించిరి. అనేక ధర్మ సంస్థలకు, బీద బాలబాలికలకు విరాళములొసంగి వారి విద్య నభివృద్ధికి సహాయము చేసిరి. వీరి కొక కుమారుడు, ఒక మనుమడు, ఇద్దరు మనుమరాండ్రుగాలరు. (స్వ. వి.)

—:o:—

మంగళగిరిలో రథోత్సవం

మంగళగిరి, మార్చి 13— మహాశివరాత్రి సందర్భంలో మొన్న మంగళగిరిలో శివుని రథోత్సవం సాయంత్రం సుమారు 5—30 గంటలకు పూరేగింపు జరుగుతుండగా, మంగళాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి గాలి గోపురంవద్దకు శివుని రథం వచ్చే సరికి, రథం ముందు భాగమునందు, ఎడమ ప్రక్కన వున్న, రథ చక్రము విరిగి, రథం కొద్దిగా ఒరిగింది. కాని ఏమీ ప్రమాదము జరగలేదు. అందుచేత శివుని సుద మేశ్వరులను వేరొక వాహనముపై వుంచి యుంచి పూరేగింపు జరుపబడింది.

ఈ నెల 11న శ్రీమతి ఇందిరాగాంధీ - శ్రీ మొరార్జీల మంతనాల అనంతరం.

సకల ధర్మస్వరూపుడు శ్రీరామకృష్ణపరమహంస 132వ జయంతి సభలో శ్రీ రామమూర్తి అభిభాషణ

విజయవాడ, మార్చి 13:

"శ్రీ రామకృష్ణ" పరమహంస సకల ధర్మ స్వరూపుడు" అని యీరోజు సాయంకాలం యిక్కడ శ్రీరామకృష్ణ సమితి ఆధ్వర్యాన శ్రీ వివేకానంద విజ్ఞాన మందిరంలో ప్రారంభమయిన శ్రీ రామకృష్ణ పరమహంసవారి 132 వ జయంత్యుత్సవ సభలో రాజమహేంద్రవరంలో శ్రీ రామకృష్ణ సేవాశ్రమ ప్రతినిధి శ్రీరామమూర్తి స్పష్టం చేశారు.

హిందూ మతము సకల మత సారస్యము, అన్ని మతాలు చెప్పినవి కూడా హిందూ మతంలో ఉన్నవే అని శ్రీ రామకృష్ణుల విశ్వాసం. లందుకనే ఆయన రామకృష్ణ కాళి పూజలతోపాటు క్రీస్తు, మహమ్మద్‌ను కూడా పూజించేవారని విశదం చేశారు.

ఈ ప్రపంచాన్నంతా ఒక పెద్ద పిచ్చి ఆసుపత్రికింద శ్రీ రామకృష్ణ పోల్చారని కొందరికి స్త్రీలపిచ్చి, కొందరికి ధనపిచ్చి, మరి కొందరికి అధికార పిచ్చి, మరి కొందరికి భావపిచ్చి అని వివరించి ప్రపంచంలో పిచ్చివాడు కానివాడెవరు? అని ఆయన ప్రశ్నించారు అని ఆయన వివరించారు.

శ్రీ రామకృష్ణుని బోధలు ఎంతటి ప్రాచీనములో అంతటి అధునాతనం అని కూడా శ్రీ రామమూర్తి స్పష్టం చేశారు.

శ్రీ రామకృష్ణ సమితి సహాయకార్యదర్శి శ్రీ గుడిపల్లి జోగేశ్వరరావు స్వాగతం పల్కి వందన సమర్పణ చేశారు.

కేరళలోని ఖైదీల శిక్షాకాలం తగ్గింపు

ముఖ్యమంత్రి నంబూద్రిపాద్ వివరణ

త్రివేంద్రం, మార్చి 14:

కేరళ జైళ్లలో వున్న ఖైదీల శిక్షాకాలంలో నాలుగవవంతు తగ్గిస్తూ, రాష్ట్ర మంత్రివర్గం ఉత్తర్వులు జారీచేసింది. కనీసం మూడునెలల మేరకైనా శిక్షాకాలంలో తగ్గింపు జరుగుతుంది.

ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నిన్న యిక్కడ పత్రికా విలేఖరులకు ఈ నిర్ణయాన్ని తెలియజేస్తూ, అయితే అలవాటుగా నేరాలు చేసేవారికి. మరికొన్ని రకాల నేరస్థులకు ఈ తగ్గింపు వర్తించదని జెప్పారు. ఈ తగ్గింపు ఎంతమందికి లభిస్తుందో తాము వెంటనే చెప్పజాలమని ఆయన అన్నారు.

ఇలాంటి తగ్గింపు ఎందుకు జరుగుతున్నదని అడగ్గా, 1957 లో కమ్యూనిస్టు మంత్రివర్గం ఏర్పడినప్పుడు కూడా యిలా జరిగిందని శ్రీ నంబూద్రిపాద్ చెప్పారు. 1957 లో ఒక 'కొలబద్ద' ప్రాతిపదికగా ఈ తగ్గింపునకు ఉత్తర్వు చేయటం జరిగిందని, అయితే అప్పుడు ఆ సమయంలో చాలా గందరగోళ పరిస్థితి ఏర్పడిందని అందువల్ల యిప్పుడు కొత్త సూత్రం అవలంబించబడిందని ఆయన పేర్కొన్నారు.

1966 జనవరిలో కేరళ బంద్ సందర్భంగా పెట్టబడిన కేసుల ఉపసంహరణకు. సమ్మె చేసిన ఎన్. జి. ఓ. లపై పెట్టిన కేసులలో అపరిష్కృతంగా వున్న కేసుల ఉపసంహరణకు చర్య గైకొన బడుతున్నదని శ్రీ నంబూద్రిపాద్ చెప్పారు.

కేరళకు బియ్యం సప్లయిచేసే విషయాన్ని గురించి మద్రాసు ప్రభుత్వంతో మాట్లాడడానికి మద్రాసు వెడతారా అని ప్రశ్నించగా, తాము వెళ్లాలన్న సూచన వచ్చిందని, అయితే తామునుగాని, రాష్ట్ర ఆహార మంత్రి గాని వెళ్లవచ్చునని ఆయన అన్నారు. ఎప్పుడు వెళ్లేదీ తేదీ నిర్ణయం కాలేదన్నారు.

పశ్చిమ బెంగాల్ విద్యార్థులపై కేసుల ఉపసంహరణ

(కలకత్తా) కళాశాలవద్ద జరిగిన ఆందోళన సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులపై పెట్టబడిన కేసులను, శాంతియుత వాతావరణం నెలకొల్పి, విద్వేషాన్ని నివారించే దృష్టితో ఉపసంహరించాలని నిర్ణయించినట్లు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నిన్న ప్రకటించింది.

శాంతియుత ప్రజాస్వామిక ఉద్యమాలు, హక్కుల సాధనకు అవలంభించే శాంతియుత పద్ధతులలోసహా విద్యార్థులకున్న ప్రజాస్వామిక హక్కులన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం సానుభూతితో, అవగాహనతో పరిశీలించుననని ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

—:o:—

వోరెల్ మృతి: క్రికెట్ ప్రపంచానికి తీరని నష్టం

—ప్రముఖుల శోకార్తు

కింగ్‌స్టన్ (జమైకా), మార్చి 14: సర్ ఫ్రాంక్ వోరెల్ అకాల మరణంతో క్రికెట్ ప్రపంచం ఒక ప్రముఖుని కోల్పోయింది. సర్ వోరెల్ తన 42వ ఏట స్వర్గస్థులయ్యారు.

విశ్వవిఖ్యాతిగాంచిన క్రికెట్ ఆటగాడు, ప్రముఖ వ్యక్తిగాను ఆయనకు క్రికెట్ అభిమానులు జోహార్లు అర్పిస్తున్నారు.

వెస్టిండీస్ కెప్టెన్ "తెంపోరా లలో" ఒకరైన ప్రత్యేకమైన వారిలో ఒకరైన వారిని క్రికెట్ ప్రపంచం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయిందన్నారు. వెస్టిండీస్ క్రికెట్ అభివృద్ధికి వోరెల్ చేసినంత కృషి ఇంతవరకూ చేయలేదని ఆయన అన్నారు. వెస్టిండీస్ బ్యాటింగ్ త్రిమూర్తులలో మిగిలిన ఇద్దరూ వోరెల్, ఎవర్టన్‌వీక్స్‌లు.

1960—61లో ఆస్ట్రేలియాలో ఆడిన వెస్టిండీస్ జట్టుకు వోరెల్ నాయకుడుగా ఉన్నప్పుడు మేనేజర్‌గా వ్యవహరించిన శ్రీ జెర్రీగోమెజ్ వెస్టిండీస్ ప్రజలకు ఇది విషాదకరమైన విషయమన్నారు.

ఇంగ్లాండ్ క్రికెట్ జట్టుల నాయకులు. సీటన్‌మే, టెడ్‌డెక్స్టర్, కౌడ్రే కూడా సర్ ఫ్రాంక్ [illegible] నాయకుడని [illegible] [illegible] లండన్‌లోని వెసిడాన్ [illegible] పెద్దమనిషి సర్ లియరీ కాన్‌స్టాంటైన్ ఒక ప్రకటనచేస్తూ రంగు జాతులవారికి నాయకులు కాగల వ్యక్తులు లేరన్న ఊహాగానం అసత్యమని నిరూపించిన వ్యక్తి వోరెల్ అని అన్నారు.

సర్ వోరెల్ మరణవార్త ఎంతో దిగ్భ్రాంతి కలిగించిందని, ఇంగ్లాండ్ కెప్టెన్ బ్రయన్ క్లోజ్ (యార్క్‌షైర్) అన్నారు.

సర్ ఫ్రాంక్ మృతి క్రికెట్ ప్రపంచానికి ముఖ్యంగా వెస్టిండీస్‌కు తీరని నష్టమని ఆస్ట్రేలియా క్రికెట్ కెప్టెన్ బాబ్ సింప్సన్ ప్రకటించారు.

సర్ వోరెల్ తను స్వభావాలకు మించిన గొప్ప వ్యక్తి అని ఆస్ట్రేలియా క్రికెట్ కంట్రోల్ బోర్డు కార్యదర్శి శ్రీ అలన్ బార్నెస్ అన్నారు.

శ్రీ శ్రీరామన్ జోహార్లు

మద్రాసు, మార్చి 14: భారత క్రికెట్ కంట్రోలు బోర్డు గౌరవ కార్యదర్శి శ్రీ ఎమ్. శ్రీరామన్ ఒక ప్రకటనచేస్తూ సర్ ఫ్రాంక్ వోరెల్ మృతితో క్రీడాప్రపంచం ప్రముఖ క్రీడాకారుని, గొప్ప వ్యక్తిని కోల్పోయిందన్నారు. వోరెల్ గొప్ప ఆల్‌రవుండర్ అని, గొప్ప నాయకుడని టెస్టు క్రికెట్‌లో ఆయన [illegible] [illegible] దొరకని ప్రశంసాపత్రం [illegible] జోహార్లను అర్పించారు.

'ఇండొనీసియాలో కమ్యూనిజం లేదు'

ఉపాధ్యక్షుడు సోయిబ్బ్రిన్ వెల్లడి

కలకత్తా, మార్చి 13—ఇండొనీసియాలో కమ్యూనిజం ఉనికి ప్రసారాన్ని నిర్మూలించి వేశామని పాలక మండలి ఉపాధ్యక్షుడు శ్రీ సోయిబ్బ్రిన్ నేడిక్కడ ప్రకటించారు. ఇండొనీసియాలో ప్రస్తుతం ప్రశాంతత నెలకొని వున్నదని కూడా శ్రీ సోయిబ్బ్రిన్ అన్నారు.

[illegible] ప్రసిద్ధ [illegible], పోలా వున్న శ్రీ సోయిబ్బ్రిన్ ఇక్కడకు ప్రత్యేక విమానంలో వచ్చారు.

—:o:—

తెలంగాణా మద్య నిషేధ కార్యకర్తల సభ

హైదరాబాద్, మార్చి 14: తెలంగాణా మద్యనిషేధ కార్యకర్తల సభ మార్చి 18,19 తేదీలలో కరీంనగర్‌లో జరుగుతుంది. శ్రీ ప్రభాకర్‌జీ, స్వామి రామానందతీర్థ, శ్రీ టు. కేశవరావు మున్నగు ప్రముఖులుకూడా ఈ సభలో పాల్గొంటారు. కరీంనగర్‌జిల్లా సర్వోదయమండలి అధ్యక్షుడు శ్రీ బి. వెంకటరామారావు అధ్యక్షతన ఒక ఆహ్వాన సంఘం ఏర్పడింది.

మొరార్జీ దేశాయ్‌కి అజయ్ ముఖర్జీ అభినందనలు

కలకత్తా, మార్చి 14: ఉప ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్, ఇతర కేంద్ర మంత్రులకు అభినందనలు తెలుపుతూ, పశ్చిమ బెంగాలు ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ నిన్న టెలిగ్రాం పంపారు.

శ్రీ మొరార్జీ దేశాయ్‌కి పంపిన టెలిగ్రాంలో ఆయన యిలా పేర్కొన్నారు: "ఆర్థిక మంత్రిగా తాము పశ్చిమ బెంగాల్ అవసరాలను, కోర్కెలను ఉదారంగా పరిశీలించి [illegible] [illegible]"

[illegible]

పశ్చిమబెంగాల్‌కు కేంద్రం సహాయం

చర్చలకు త్వరలో రాష్ట్ర మంత్రివర్గబృందం ఢిల్లీ పయనం

కలకత్తా, మార్చి 14— పశ్చిమ బెంగాల్‌కు కేంద్రం నుంచి ఆహారధాన్యాల కేటాయింపు, కలకత్తా నగరాభివృద్ధితోసహా రాష్ట్ర నాలుగవ ప్రణాళికకు కేంద్రం నుంచి ఆర్థిక సహాయాల గురించి, కేంద్ర ప్రభుత్వాధికారులతో చర్చించడానికిగాను, పశ్చిమ బెంగాల్ నుంచి ఒక మంత్రివర్గబృందం ఢిల్లీ వెళ్లనున్నదని, ముఖ్యమంత్రి శ్రీ అజయ్ కుమార్ ముఖర్జీ నిన్న యిక్కడ పత్రికా విలేఖరులతో చెప్పారు.

ఈ బృందానికి శ్రీ ముఖర్జీయే నాయకత్వం వహిస్తారు. ఆర్థికమంత్రి శ్రీ జ్యోతిబాసు, ఆహార, వ్యవసాయ శాఖా మంత్రి డాక్టర్ పి. సి. ఘోష్ కూడా యీ బృందంలో వుంటారు.

సుకర్ణో ఆరోగ్యం క్షీణదశ

జనరల్ సుహార్తో ప్రకటన

జకార్తా, మార్చి 13—తాత్కాలికంగా ఇండొనీసియా అధ్యక్షునిగా వ్యవహరిస్తున్న జనరల్ సుహార్తో డాక్టర్ సుకర్ణో ఆరోగ్యం బాగా క్షీణిస్తున్నదని ప్రకటించారు. కొంతమంది వైద్య నిపుణుల బృందం చెప్పినదాన్ని బట్టి ఆయన ఆరోగ్యం క్రమేపీ తరుగు మోహంలో వున్నట్లు ప్రకటించవల్సి వస్తున్నదని, ప్రజలు ఈ సమయంలో ఐకమత్యంతోను, ప్రశాంత మనస్సులతోను వుండాలని విజ్ఞప్తి చేశారు. జనరల్ సుహార్తో తాత్కాలిక అధ్యక్ష పదవి స్వీకరించిన తర్వాత తొలిసారిగా ప్రధానమైన ప్రసంగ మొకటిచేస్తూ ప్రస్తుతానికి డాక్టర్ సుకర్ణో దేశాధ్యక్షునిగానే భావింపబడుతున్నారని అయితే ఆయనకు అట్టి హోదా లేక అధికారాలేవి ఉండజాలవని ప్రకటించారు. నిన్న కాంగ్రెసు తీసుకున్న నిర్ణయం సరియైనది, ఇక డాక్టర్ సుకర్ణో గురించి ఆయన హోదా గురించి మనం చర్చించకపోవడమే మంచిది అని జనరల్ సుహార్తో అన్నారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

ముషీరాబాద్ : హైదరాబాద్.

టెండరు నోటీసు

ఈ క్రింద వివరించిన ప్రకారము 1967—68 సంవత్సరమునకు ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. బస్‌స్టాండులందు కాంటీన్‌లు, పండ్ల స్టాల్సు, పాన్ మరియు సోడా స్టాల్సు, పుస్తకాల స్టాల్సు వగైరా, ఫ్రూటు షాపులకు మున్నగువానికి సీలుచేసిన టెండరులు కోరబడుచున్నవి.

డివిజన్ పేరు	(స్టాల్) రకము	స్థలము	
సిటీ డివిజన్	కాంటీన్	1. జిల్లాపరిషత్	2. కూకట్‌పల్లి
	కాంటీన్ & పాన్ షాపు	3. సికింద్రాబాద్	
హైదరాబాద్ డివిజన్	పాన్ షాపు	1. నల్గొండ	
	పుస్తకాల స్టాల్	2. నల్గొండ	
	కాంటీన్	3. సూర్యాపేట	
కరీంనగర్ డివిజన్	కాంటీన్	1. నిజామాబాద్	2. కరీంనగర్
		3. సంగారెడ్డి	4. మెదక్ కొత్త బస్ స్టాండ్
		5. మెదక్ పాత బస్‌స్టాండ్	6. నుంటూర్
	పుస్తకాల స్టాల్	7. కరీంనగర్	8. హనుమకొండ
	పండ్ల స్టాల్	9. కరీంనగర్	
	పాన్ షాపు	10. కరీంనగర్	11. నిజామాబాద్
		12. హుజూరాబాద్	13. మంథని
		14. జగిత్యాల	15. జోగిపేట
		16. నిజామాబాద్	17. సిద్దిపేట
కృష్ణా డివిజన్	కాంటీన్	1. విజయవాడ	2. మచిలీపట్నం
		3. గుడివాడ	4. నూజివీడు
		5. హనుమాన్ జంక్షన్	6. జగ్గయ్యపేట
	పుస్తకాల స్టాల్	7. విజయవాడ	8. గుడివాడ
		9. హనుమాన్ జంక్షన్	
	పండ్ల స్టాల్	10. విజయవాడ	11. గుడివాడ
		12. నూజివీడు	13. హనుమాన్ జంక్షన్
	పాన్ షాపు	14. విజయవాడ	15. గుడివాడ
		16. నూజివీడు	17. హనుమాన్ జంక్షన్
	పాప్ షాపు	18. హనుమాన్ జంక్షన్	
గుంటూరు డివిజన్	కాంటీన్	1. చీరాల	2. నరసరావుపేట
		3. రేపల్లె	4. మాచర్ల
		5. వినుకొండ	6. ఒంగోలు
	పుస్తకాల స్టాల్	7. గుంటూరు	
	పండ్ల స్టాల్	8. గుంటూరు	9. చీరాల
		10. నరసరావుపేట	11. ఒంగోలు
	పాన్ షాపు	12. గుంటూరు	13. ఒంగోలు
	సోడా స్టాల్	14. గుంటూరు	15. చీరాల
	పాన్&సోడాస్టాల్	16. నరసరావుపేట	17. రేపల్లె
		18. మాచర్ల	19. వినుకొండ
	ఫ్రూట్‌స్టాల్	20. చీరాల	
పశ్చిమ గోదావరి డివిజన్	కాంటీన్	1. ఏలూరు	2. పాలకొల్లు బస్ స్టాండ్
		3. భీమవరం	4. తాడేపల్లిగూడెం
	పుస్తకాల స్టాల్	5. భీమవరం	6. తాడేపల్లిగూడెం
	పుస్తకాల స్టాల్ పండ్ల స్టాల్	7. పాలకొల్లు బస్ స్టాండ్	8. నరసాపూరు
	పాన్ షాపు	9. పాలకొల్లు బస్ స్టాండు	10. నరసాపూరు
	కాంటీన్& పాన్‌షాపు	11. నరసాపూరు	12. కొవ్వూరు
		13. నిడదవోలు	
	పండ్ల స్టాలు	14. తాడేపల్లిగూడెం	
	పూలు&పండ్లషాపు	15. భీమవరం	

సెల్లు ఒకటికి రు. 5/— చెల్లించి, టెండరు ఫారములను ఆయా డివిజనల్ కంట్రోలర్స్ నుండి పొందవచ్చును. భర్తీ చేసిన టెండర్లు 20 మార్చి 1967 తేదీ మధ్యాహ్నము 12 గంటలలోగా డివిజనల్ కంట్రోలర్‌వకు చేరునట్లు పంపవలెను.

జనరల్ మేనేజరు,

సరసమైన ధరకు స్థాపితమైన రకపు ఉక్కు

టాటా స్టాక్ యార్డ్ నుండి మీకు కావలసిన కంట్రోల్డ్ మరియు డీ కంట్రోల్డ్ ఉక్కు వరకులు [illegible] సరసమైన ధరకు మీ పనికి కచ్చితముగా సరిపోవు స్థాపితమైన రకపు ఉక్కు లభించును. ప్రతి అవస్థయందు శాస్త్రీయ పద్ధతులతో పరిశీలించబడి ఉత్పత్తి చేయబడునది మా ఉక్కు.

అంతేకాక మీకు లభించునది మరికొంత.... ఉక్కును ఉపయోగించునప్పుడు మీకు కలుగు సమస్యలను పరిష్కరించుటకు [illegible] విషయాలలో (మీకు అవసరమైనప్పుడు) పునీతముగా సలహాలు, సహాయము ఇవ్వబడును.

[illegible]

మీకు కావలసిన ఉక్కు సరకులకు మీ సమీపమునందున్న మా బ్రాంచికి దయచేయుడు.

ది టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెని లిమిటెడ్

హెడ్ సేల్స్ ఆఫీసు: [illegible], నేతాజీ సుభాష్ రోడ్డు, కలకత్తా 1

బ్రాంచి:

[illegible] బిల్డింగ్స్ (3rd ఫ్లోర్), రాజా రంగయ్యప్పారావు స్ట్రీట్

విజయవాడ

"ఇకనుండి ఇద్దరు ప్రధాన మంత్రులు"

—శ్రీ డాంగే వ్యాఖ్య

బొంబాయి, మార్చి 13 : ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి తిరిగి కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకురాలిగా ఎన్నికకావటం గురించి వ్యాఖ్యానిస్తూ, మితవాద కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఏ. డాంగే "దేశానికి ఇక ఇద్దరు ప్రధాన మంత్రులు ఉంటారు. ఒకరు అధికారపక్షం, మరొకరు ప్రధాని ఒకరు" అని పేర్కొన్నారు.

"ఈ విధంగా అంటే అధికార పక్షంలో సంక్షోభం గాని, దేశంలో కల్లోలం గాని అంత పెరిగిపోయిన అనిశ్చయం, చైనా, అభ్యుదయ కరమైన విధానం, కార్యక్రమం లేక సంక్షోభం యింకా ఎక్కువ అవుతుంది. వామపక్ష ప్రజాస్వామిక సమైక్యతను వృద్ధి చేసే పక్షంలో, అభ్యుదయ నిరోధక కాంగ్రెసు పార్టీని రెండు సంవత్సరాలలోపే తుంచివేయవచ్చు. ఇందుకు పార్లమెంటు లోను, బయట ప్రజాస్వామిక సంస్థలకు చెందిన మేము తాయి శక్తులా ప్రయత్నిస్తాం" అని శ్రీ డాంగే ప్రకటించారు.

లోక్ సభ తొలి సమావేశం

కార్యక్రమం ఖరారు

న్యూఢిల్లీ, మార్చి 13: పార్లమెంటు తొలి సమావేశం కార్యక్రమాన్ని ప్రభుత్వం నేడు ఖరారు చేసినట్లు తెలుస్తోంది. 18వ తేదీన ఉభయ సభల సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి ప్రసంగిస్తారు.

లోక్‌సభా, రాజ్యసభల సమావేశాలు ఏప్రిల్ 7వ తేదీవరకు జరుగుతాయి. రాష్ట్రపతి ప్రసంగం పై చర్చ రాజ్యసభలో మార్చి 20న, లోక్‌సభలో 31న ప్రారంభమవుతుంది.

రాష్ట్రపతి ప్రసంగం అనంతరం ఆ రోజున జనరల్, గోవా, రైల్వేలకు సంబంధించిన అనుబంధపు పద్దులను ప్రవేశపెడతారు. భూమి స్వాధీనం, ఖనిజసంపద, ప్రజాప్రతినిధుల చట్టం సవరణకు సంబంధించిన మూడు ఆర్డినెన్సుల స్థానే బిల్లులను కూడా ప్రతిపాదిస్తారు.

మార్చి 19, 21, 24, 26, ఏప్రిల్ 1, 2 తేదీలలో సమావేశాలు జరగవు.

25వ తేదీన పరల ఉభయ సమావేశం జరుగుతుంది. ఒక వేళ యిది జరగని పక్షంలో తక్కిన రోజుల కార్యక్రమంలో మార్పులు జరుగుతాయి.

గోవా, రైల్వే బడ్జెట్‌లను ఈ నెల 20న ఉభయ సభలలోను ప్రతిపాదిస్తారు.

24వ తేదీ గుడ్‌ఫ్రైడే కావడంవల్ల ఆ నాటి ప్రయివేట్ సభ్యుల తీర్మానాలను 25న తీసుకుంటారు.

రాష్ట్రపతి ప్రసంగంపై చర్చకు ఏప్రిల్ 6న ప్రధానమంత్రి సమాధానం యిస్తారు.

—o:o—

14న రాజస్థాన్ అసెంబ్లీ సమావేశం రద్దు

జైపూర్, మార్చి 13: ఈ నెల 14వ తేదీన జరగవలసిఉన్న రాజస్థాన్ శాసనసభ సమావేశం జరగదని నేడిక్కడ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

సిమ్లా, మార్చి 13 : హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న డాక్టర్ పర్మార్ లెఫ్టినెంటు గవర్నర్ శ్రీ వి. విశ్వనాథన్‌ను నేటి సాయంత్రం కలుసుకుని మంత్రివర్గం సభ్యుల జాబితాను సమర్పించారు.

ప్రధానమంత్రికి నాయకుల అభినందనలు

ఢిల్లీ, మార్చి 13 : కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీకి తిరిగి నాయకురాలిగా ఎన్నిక అయినందుకు శ్రీమతి ఇందిరాగాంధికి బీహార్ ముఖ్యమంత్రి శ్రీ మహామాయా ప్రసాద్ సిన్హా తన అభినందనలు తెలియజేశారు.

"ఆమె సారథ్యంలో దేశం సౌభాగ్యవంతం కాగలదని ఆశిస్తున్నాను. ఆమెకు అన్ని విధాలా విజయం చేకూరాలని కోరుతున్నాను" అని శ్రీ సిన్హా తన అభినందనలో తెలియజేశారు.

పంజాబ్‌లోని, కాంగ్రెసు, అకాలీ రెండు పార్టీల నాయకులు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని న్యూఢిల్లీలో విడివిడిగా కలుసుకొని ఏకగ్రీవంగా కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకురాలిగా ఎన్నికయినందుకు అభినందనలు తెలియజేశారు.

వారిలో పంజాబ్ పి. సి. సి. అధ్యక్షులు గ్యాని జెయిల్‌సింగ్, కాంగ్రెసు శాసన సభా పక్షం నాయకుడు శ్రీ రారివాలా, మాజీ ముఖ్యమంత్రులు శ్రీ రాంకిషన్, శ్రీ గురుముక్‌సింగ్, ముసాఫిర్, మాజీ మంత్రులు శ్రీ దర్బారాసింగ్, శ్రీ మోహన్‌లాల్, అకాలీదల్‌కు చెందిన మంత్రి శ్రీ లక్ష్మణసింగ్ గిల్, పార్లమెంటు సభ్యుడు శ్రీ ఉత్తమ సింగ్ దుగ్గల్ (సంత్—అకాలీ) ఉన్నారు.

ఏకగ్రీవ ఎన్నిక జరిగినందుకు వారంతా ఆనందం వ్యక్తం చేశారు. ఇందువలన కాంగ్రెసులో ఐక్యం ఏర్పడటమే కాక దేశానికి సుస్థిర ప్రభుత్వం సిద్ధించ గలదని కాంగ్రెసు నాయకులు పేర్కొన్నారు.

చైనా, పాక్‌లతో అవగాహన

ప్రధాని ఇందిర ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 13 : చైనా, పాకిస్తాన్‌లతో అవగాహనను సాధించడానికి భారతదేశం తన ప్రయత్నాలను కొనసాగించగలదని, ఈ లక్ష్య సాధనకు సాధ్యమైన చర్యలన్నింటినీ తీసుకో గలదని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ ప్రకటించారు.

చైనా, పాకిస్తాన్‌లతో పరిష్కారాన్ని సాధించడానికి భారత ప్రభుత్వం కొత్తగా చొరవను తీసుకో గలదా అని విలేఖరులు ఆమెను ప్రశ్నించారు.

శ్రీమతి ఇందిర జవాబిస్తూ, "మా ప్రజా జనాల దృష్ట్యా పొరుగు వారిలో మిత్రులుగా ఉండవలసి ఉంది. దీనిని సాధించడానికి మేము మా కృషిని కొనసాగిస్తాము. కొన్ని సందర్భాలలో ఏమి నిమిత్తం లేకుండానే ఈ లక్ష్యసాధనకు వీలుకాని పరిస్థితులు ఏర్పడవచ్చు. అయినా ప్రయత్నంలో ఏమీకు విశ్వాసం ఉన్నది" అని అన్నారు.

భారత దేశపు విదేశాంగ విధానంలో ఏ అంశాన్ని గురించి కొత్త ప్రభుత్వం ముఖ్యంగా పరిశీలించవలసి ఉంటుంది, ఇప్పుడు పరిశీలన జరుపవలసిన ముఖ్య విధానమేమీ లేదని ఆమె అన్నారు.

అన్యాయుధాల వ్యాప్తి నిరోధం పరిశీలించవలసిన ముఖ్య విషయం కాదా అని ప్రశ్నించగా, సహజంగా అది ముఖ్యమైన సమస్యే అని, అయితే భారత్ వైఖరి సుస్పష్టమే అని ఆమె చెప్పారు.

ప్రతిపక్షాల ప్రణాళికలలో కూడా విదేశీ సంబంధాలను గురించి ప్రస్తావన ఉన్నందువల్లను, పాకిస్తాన్‌తో సంబంధాలను మెరుగు పరచుకోవాలని వాటిలో కొన్ని భావిస్తున్నందువల్లను విదేశాంగ విధానం పునర్విమర్శ జరిపినప్పుడు ఆ పార్టీలను మీరు సంప్రదిస్తారా అని ఒక విలేఖరి ప్రశ్నించారు.

"మన పొరుగుదేశాల వారిలో సంబంధాలను మెరుగు పరచుకోవాలని మనం ఎప్పుడూ భావిస్తూనే ఉంటాము" అని ఆమె జవాబిచ్చారు.

దక్షిణ వియత్నాంలో ప్రభుత్వ వ్యతిరేకత

ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా ఎక్కువ అవుతున్నట్టు వెల్లడి

సైగాన్, మార్చి 13: దక్షిణవియత్నాంలో అమెరికా వ్యతిరేక వైఖరితో మిళితమైన అశాంతి, రాజకీయ, మతరంగాలలో చెలరేగుతోంది.

సైనికపాలన స్థానేవచ్చే 6నెలల్లో రాజ్యాంగబద్ధంగా ఎన్నికకాబడే ప్రభుత్వం ఏర్పడటం గురించి, రాజకీయంగా చాల ప్రమాదపరిస్థితికి దారితీయగలదని అభిజ్ఞులైన అమెరికన్ వియత్నాం వర్గాలవారు తెలియజేస్తున్నారు.

ముందు ముందు ఈ క్రింది వర్గాలనుంచి కల్లోలం వ్యాపించే అవకాశం ఉందని, పై అభిజ్ఞవర్గాలవారు తెలియజేశారు.

1. గత ఏడాది ప్రభుత్వమును కూలద్రోయుటకు ప్రయత్నించినవారిలో ఇంకా మిగిలిన ఉన్నకొన్నిశక్తులు హ్యూలోను, దనాంగ్‌లోను తిరిగి పుంజుకుని ఒకవర్గంగా ఏర్పడడానికి ప్రయత్నిస్తున్నవి.

2. "అబద్ధపు శాంతి" ప్రతిపాదనకు వ్యతిరేకంగా సైగాన్, ఆదితర నగరాల్లో జరిగే ప్రదర్శనలు అదుపుతప్పే అవకాశం ఉంది.

3. ఇదివరకెన్నడూ లేనంతగా బియ్యం ధర విపరీతంగా పెరగటంవలన జాగా అసంతృప్తి ఏర్పడటం.

4. జాతీయ ఎన్నికలు రానున్న దృష్ట్యా, చీలికలు బహుళంగా ఉన్న దక్షిణ వియత్నాం రాజకీయ పార్టీలు అధికారంకోసం పీకులాడటం.

5. అమెరికన్ అధికారులు అనుకొన్నంత తీవ్రంగా విరోధాలను అంతంచేసే జాతీయ పునరైక్యతను పెంపొందించుటకు ఇంతవరకు ప్రధానమంత్రి గుయెన్‌కావోకీ ఆయిష్టంగా ఉండటం.

బౌద్ధులలో తీవ్రవాదులు, జనవరిలో వారి దంగ్ హ్యాంగ్‌వియత్ (వియత్నాం పునఃప్రతిష్టాపన పార్టీ)కు గోల్డెన్ డ్రాగన్‌పార్టీ అని కొత్త పేరు పెట్టారు.

హ్యూ యూనివర్సిటీలో విద్యార్థులకు సెలవులు వచ్చే నెలలో రానున్న సందర్భంగా, ప్రభుత్వవ్యతిరేక ప్రతిఘటన ఉద్యమమును తిరిగి ప్రారంభించుటకు బౌద్ధులలోని తీవ్రవాదులు ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది.

ప్రార్థనాసమావేశాలు నిరాహార దీక్షలు, ప్రదర్శనలు సదస్సులు, సమ్మెలు వీటన్నిటిద్వారా యుద్ధమును యుద్ధంలో అమెరికా జోక్యమును చేసుకొనే పద్ధతిని గర్హించుట జరుగుతుందని సైగాన్‌లో యుద్ధం అంటే ప్రీతి గల బౌద్ధ వర్గాలలో జారీ అయిన ఒక ప్రకటనవలన తెలుస్తున్నది.

జనవరిలో గోల్డెన్ డ్రాగన్ పార్టీ తలెత్తిన దగ్గరనుంచీ సైనికప్రభుత్వంలో ఏ విధమైన మార్పు వస్తుందో అని ఆ పార్టీ తీవ్రంగా పరిశీలిస్తున్నది.

సవిలిలో అమెరికా ప్రతినిధి ఆర్థర్ గోల్డ్‌బర్గ్ జాతీయ పునరైక్యతను త్వరగా సాధించుటకు కృషిచేయవలసిందని ప్రధాన మంత్రి కీ తో ఇటీవలి తన పర్యటనలో చెప్పారు.

వియత్కాంగ్‌లో ప్రస్తుతం ఉన్నతస్థానాలలో ఉన్నవారిని తిరిగి కలుపుకొనుటకు తలపెట్టబడిన హోపెన్ ఆరమ్స్ కార్యక్రమమును శ్రీ గోల్డ్‌బర్గ్ ప్రశంసించారు. కాని ఇది దక్షిణ వియత్నాం నాయకులకు గిట్టటం లేదు.

గత అక్టోబరులో మనిలా సమావేశంలో ప్రధాని కీ పై కార్యక్రమం గురించి ప్రకటన చేయవలసింది. కాని ఇంకా ప్రధానమంత్రి అట్టి ప్రకటన ఏమి చేయలేదు.

అవినీతి ఆరోపణలపై దర్యాప్తు

పశ్చిమబెంగాల్ ప్రభుత్వం కృతనిశ్చయం

కలకత్తా, మార్చి 13 : అవినీతికి సంబంధించిన ప్రతి కేసును సమగ్రంగా పరిశీలించి దొంగలను పట్టుకోడానికి చర్య సంఘటన ప్రభుత్వం యత్నిస్తుందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌కుమార్ ముఖర్జీ నేడు రాష్ట్ర శాసనసభలో ప్రకటించారు.

రాష్ట్రంలోని కాంగ్రెసు నాయకులపైన, పదవి విరమణ చేసిన మంత్రులపైన అవినీతి, లంచగొండితనాలను గురించి చేసిన ఆరోపణలను పరిశీలించడానికి సుప్రీం కోర్టు న్యాయమూర్తి అధ్యక్షతను దర్యాప్తు సంఘం ఏర్పాటు చేయాలన్న శ్రీ సిద్ధార్థ శంకర్‌రాయ్ (కాం), సూచనకు సమాధానంగా శ్రీ దాను పై విధంగా అన్నారు.

పోస్టల్ రేట్ల పెరుగుదలకు సూచన: కేంద్రమంత్రి తిరస్కృతి

న్యూఢిల్లీ, మార్చి 14:

తపాలాశాఖ ఆదాయం పెరగడానికి వీలుగా పోస్టల్ రేట్లను పెంచాలని తంతి, తపాలాశాఖ ఛైర్మన్ చేసిన సూచనను కమూ నిశేపను. పార్లమెంటరీ వ్యవహారాల కొత్తమంత్రి డాక్టర్ రామ్‌సుభాగ్‌సింగ్ తిరస్కరించారు

పోస్టల్ రేట్లను పెంచకుండా వుండటమే గాక, శతాంశ నాణేముల పద్ధతిని దృష్టిలో పెట్టుకుని ఆ రేట్లను క్రమబద్ధం చేయాలని కూడా శ్రీ సింగ్ పేర్కొన్నారు. దీన్ని బట్టి పోస్టుకార్డు వెలను అరు పైసలుగా నిర్ణయించడంలో …యలు ఎం… లేదని అన్నారు.

1963 ముందు వున్నట్లుగా పోస్టు కార్డు వెలను అయిదుపైసలుగా వుంచి, రెవిన్యూ స్టాంపువెల పదిపైసలకు పెంచితే రెవిన్యూ ఆదాయంలో నష్టం చాలావరకు భర్తీ కాగలదని సూచించారు.

కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రిగా పదవి బాధ్యతలను స్వీకరించిన తర్వాత డాక్టర్ సింగ్, తంతి, తపాలశాఖ సీనియర్ అధికారుల సమావేశంలో మాట్లాడుతూ పై విషయాలు చెప్పారు.

తాను ప్రతిరోజు ఆఫీసుకు ఉదయం 9—30గంటలకే వస్తానని, సీనియర్ అధికారులు ఆ విధంగా చేయవలసిందని, 9—30గంటలకు రావటం తనకు అలవాటని ఆయన చెప్పారు.

60 లక్షల విలువైన చేతి గడియారాల స్వాధీనం

బొంబాయి, మార్చి 13 : బొంబాయిలోని కఫ్ పెరేడ్ ప్రాంతంలో నిన్న ఉదయం సెంట్రల్ ఎక్సైజు శాఖకు చెందిన నేర నిరోధ సిబ్బంది, మెరైన్ విభాగం సిబ్బంది దొంగతనంగా దేశంలోకి వచ్చిన సుమారు అరవై లక్షల విలువైన చేతిగడియారాలను స్వాధీనపరచుకున్నారు.

భారతీయ కస్టమ్స్ శాఖలో యింత పెద్ద ఎత్తున ఒక్కచోట గడియారాలు స్వాధీన పర్చుకొనటం యిదే మొదటిసారని ఎక్సైజు వర్గాల వారు చెప్పారు.

కఫ్ పెరేడ్ ప్రాంతంలో సముద్ర తీరాన గస్తీ తిరుగుతుండగా కొన్ని కార్లు అనుమానాస్పదంగా తిరుగుతుండటం తాము చూశామని కేంద్ర ఎక్సైజు అధికారులు చెప్పారు. కఫ్ పెరేడ్‌కు మైలు దూరంలో మనుషులు పడిపోయే పడవ ఒకటి తీరానికి వస్తూ కనిపించిందని, తీరాన ఆగివున్న కార్లలోకి అందులోని వారు ఏదో పెట్టెను మోసుకురా ప్రయత్నించగా తాము గాలిలోకి కాల్పులు జరిపామని, అయితే దొంగరవాణాను … పారిపోయారని వారు చెప్పారు.

డామన్‌లోని పర్షియాసింధు శాఖ రేవు నుంచి ఒక అరబ్ నావలో ఈ సరుకు రవాణా అయినట్లు విశ్వసిస్తున్నామని వారు అన్నారు.

కింగ్ పిన్ యూనిట్స్, షాకిల్ పిన్స్, హబ్ బోల్ట్‌లు మొదలైనవి.

SRMT
AUTO PARTS

అన్ని ట్రక్కులు, బస్సులకు అత్యుత్తమమైనవి.



ఉత్పాదకులు:
శ్రీ రామదాస్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ ప్రయివేట్ లిమిటెడ్,
పోస్ట్ బాక్స్ నెం.42, కాకినాడ-1



మైసూరు — సదరన్ మూవీస్

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press Gandhi Nagar Vijayawada-3. Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 5667, 5226.